నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

1

ఉపాధి హామీ కూలీలు కొలతల వారీగా పనిచేయాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ- నవాబ్ పేట



నర్సరీలలో మొక్కలను త్వరగా పెంచేందుకు సిద్ధం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ ,ఏపీఓ జ్యోతి కలిసి రుద్రారం, నవాబ్ పేట,బంగరం పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసిన బెడ్లను, ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు సరైన సమయంలో డబ్బులు జమ అవుతుందా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంచేందుకు బెడ్లను పరిశీలించారు.సకాలంలో మొక్కలు పెరిగితేనే వచ్చే వానకాలం సీజన్లో మొక్కలు నాటేందుకు త్వరగా పెరుగుతాయని సూచించారు.దీంతోపాటు సెగ్రిగేషన్ షెడ్డులో గ్రామపంచాయతీ ద్వారా సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీకి ఆదాయం రావాలంటే తడి చెత్త పొడి చెత్త సంబంధించి వేరు చేసేందుకు సంబంధించి కూలీలను పెట్టి పంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

ప్రాజెక్టులు ప్రమాదాలకు నిలయాలు

- నిత్యం ప్రమాదాలతో ప్రాణాలు వదులుతున్న కార్మికులు
- ఈ ఎడమ గట్టు ప్రమాదం ఘటన మరువకముందే ఎస్ఎల్బసీలో ప్రమాదం
- జలతి బంధంలో 8 మంది కార్మికులు
- ప్రమాదాల నుండి గుణపాఠం తీసుకొని అధికారులు
- ఆందోళనలో కార్మికులు
- బాధిత కుటుంబాలను ఆదుకోవాలి





నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి కోయిల్ సాగర్ జూరాల భీమా తుమ్మిళ్ల వంటి సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో అనేక ప్రమాధాలు జరిగి ప్రమాధాలు జరిగిన ఘటనలున్నాయి.వీటితోపాటు నల్లగొండ జిల్లాకు సాగు తాగు తాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీలో వారం రోజుల క్రితం సోరంగం కూలి నలుగురు కార్మికులు, ఇద్దరు ఆపరేటర్లు, ఇద్దరు ఇంజనీయర్లు మట్టిపెడ్డలు, నీళ్లలో ఇరుకున్నారు.వీరిని సురక్షితంగా కాపాడ టానికి అధికారులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. కార్మికులు కాపాడటం అంతసులువయిన పనియ కాదని ప్రాణాలతో బయటకు రావడం కష్టమని ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఇలాంటి ప్రమాదాలు గతంలోనూ... చోటుచేసుకున్నాయి.1920 ఆగస్టు 21న శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ ప్లాంటులో విద్యుత్ శాట్‌సర్క్యూట్ వల్ల చెలరేగిన మంటల్లో 9 మంది చనిపోయారు.2018 మే 22న పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎల్లూరు రిజర్వాయరు దగ్గర సొరంగంలో జరిగిన పేలుడు వల్ల ఇద్దరు చనిపోయారు.12 మంది కార్మికులు గాయపడ్డారు. ఈఘటన పిడుదు పడి మందుగుండు పేలడంతో ప్రమాదం చోటుచేసుకున్నది. పాలమూరు రంగారెడ్డి ప్యాకేజీ -1లో సర్జిపుల్‌లోకి క్రేన్ సహాయంతో దిగుతుండగా వైర్ తెగి ఐదు మంది చనిపోయారు.ఈ ఘటన29 జులై 2022న జరిగింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మోటారు భేస్ ద్వంసం అయ్యి సర్జిపుల్‌లోకి అకాస్మాతుగా నీళ్ల వచ్చి చేరాయి. కార్మికులు ఘటనా సమయంలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఇక కేనాల్‌లో దిక్కూచీలు లేక కాల్వలో పడిపోయి చనిపోయిన వారు వందల సంఖ్యలో ఉంటారు.

10 ఏళ్లుగా నిర్వహణ కరువు

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు నిధులు లేక 10 ఏళ్ల నుంచి నిర్వహణ కరువయ్యింది. సోరంగం పగుల్లు, నీటి లీకేజీలు వంటి ప్రాధమిక సమస్యలను సైతం పరిష్కారం చేయలేదు.నిర్వహణ కోసం నిధులు లేక పోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా 2005లో మొదలు పెట్టి ఈపథకాన్ని నాలుగు ఏళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.అయితే పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈపథకం 20 ఏళ్లపాటు కొనసాగుతుంది. అంచనాలు సైతం భారీగా పెరిగాయి. ఇటీవల ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడానికి మరో 4వేల 5 వందల కోట్లు కెటాయించి పనులు మొదలు పెట్టింది.వారు రోజుల నుండి సోరంగంలో పనులు జరుగుతుండగా ఈ ఎస్ఎల్‌బీసీ కూలడం అందులో 8 మంది కార్మికులు ఇరుక్కోవడం చర్చనీయాంశం అయ్యింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. కల్వకుర్తి లిఫ్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో ప్రతిరోజు ఎక్కడో ఒక దగ్గర కార్మికులు ప్రాణాలు కొల్పోతూనే ఉన్నారు. ఐదు సంవత్సరాల క్రితం శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ప్లాంట్‌లో మంటలు చెలరేగి 9 మంది కార్మికులు చనిపోయిన ఘటన నుండి తీరుకోక ముందే ఎస్ఎల్‌బి సీ అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర సోరంగం లైనింగ్ కూలి 8 మంది కార్మికులు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. ప్రాజెక్టులు నిర్మిస్తున్న సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల జరిగే ప్రమాదాల వల్లనే కార్మికులు చనిపోతున్నారు. ప్రాజెక్టుల నిర్మాణాలలో వరుసగా జరుగుతున్న ఘటనల నుండి గుణపాఠం తీసుకోకపోవడం వల్లనే ప్రమాదాలు జరిగి క్షత్రగాత్రులుగా మారడం, ప్రాణాలు కోల్పోవడం సర్వసాధారణంగా మారింది. ప్రతీసారి ఇలా జరగకుండా చూడాలని ప్రజాసంఘాలు నాయకులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

ఎస్ఎల్‌బీసీ సోరంగం కూలీన ఘటనలో అనేక మంది గాయపడ్డారు. వీరిని ఆస్పత్రిలో చేర్చి మెరుగైన వైద్యం అందివ్వాలి.ముఖ్యంగా సోరంగంలో ఇరుక్కున్న వారిని సురక్షితంగా బయటకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారిని బయటకు తీసు కొచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి.

వర్థం పర్వతాలు, సీపీఐ (ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి

మాదకద్రవ్యాల పై అవగాహన



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో జూనియర్ కళాశాలలు,డిగ్రీ కళాశాలలు,ఇంజినీరింగ్,డిగ్రీ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో ఏర్పాటు మాదక ద్రవ్యాల, సైకోట్రోపిక్ పదార్థాల నియంత్రణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాంటీ డ్రగ్ కమిటీ ప్రతి కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, కళాశాలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం ,రవాణా ఉంటే వారిని గుర్తించాలని అన్నారుఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల,ప్రభుత్వ మెడికల్ కళాశాల లో మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.గంజాయి సాగు చేయకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల రవాణా,వినియోగం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, పాన్ షాప్ లపై దృష్టి పెట్టాలని అన్నారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు.సమావేశం లో అదనపు ఎస్.పి.రాములు,ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి శశికాంత్, ఏ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ -నవాబ్ పేట..

మండల కేంద్రంలోని సూర్య తేజ విద్యాలయం ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం అని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయురాలుగా పాఠాలు చెప్పి తమ ప్రతిభను కనబరిచారు. విద్యార్థులు చూడముచ్చటగా వేషధారణ ఆయి బ్లాక్ బోర్డులను ఉపయోగిస్తూ వారి యొక్క వాక్ దాటితో హావాభావాలతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనోపకరణములను ఉపయోగిస్తూ బోధించారు దీంతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా హర్షవర్ధన్ కరస్పాండెంట్గా రాధిక పల్లవి డి ఈ ఓ గా నవ్య కలెక్టర్ గా కీర్తన మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనార్ధన్ ప్రధానోపాధ్యాయులు మంజుల సుమిత్ర ఉపాధ్యాయులు బాల నరసింహులు రాజమణి జ్యోతి అనిత శిరీష పాల్గొని ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు అయ్యి వారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలను బోధించారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదిగా నూతన ఉపాధ్యాయులు తెలిపారు.వివిధ హెూదాలతో విద్యార్థులు చక్కగా తమ తమ విధులను నిర్వహించారు.నూతన ప్రధానోపాధ్యాయురాలిగా స్పందన,కలెక్టర్ గా ఓం కుమారి,జాయింట్ కలెక్టర్ సభవాట్ నందిని,అడిషనల్ కలెక్టర్ గా శ్రీవాని,ఆర్జేడీ జస్వంత్,డీఈఓ రోహిత్,డిప్యూటీ డీఈఓ సుమన్,మండల విద్యాశాఖ అధికారి కళ్యాణ్ తమ తమ విధులను చక్కగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి జీవితంలో కూడా మంచి ఉన్నత స్థానంలో ఉంటాము అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాష్ రావ్ మరియు ఉపాధ్యాయులుహనుమప్ప ,సంజీవ్ రెడ్డి,సరళ ,శ్రీనివాసులు ,శ్యామ్ సుందర్,తిరుపతమ్మ ,ఎల్లయ్య,దివాకర్ రాజ్,మోజస్ ,పద్మావతి ,రాధ ,రమాదేవి ,వెంకటేశ్వర శెట్టి ,సరోజ ,అరుంధతి ,వెంకటమ్మా ,యాదయ్య,సతీష్ రాథోడ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల పరిధిలోనీ ఇబ్రహీంబాద్ గ్రామంలో ని ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ గా గణేష్ ప్రధానోపాధ్యాయులు గా శృతి విశ్వప్రసాద్ మాథ్స్ టీచర్ రాజేష్ ఇంగ్లీష్ టీచర్గా శ్రీకాంత్ సైన్సు టీచర్లుగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరమ్మా మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు గా వారి బాధ్యత లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యారాలు హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు

లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం గంగాపూరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తేదీ జనవరి 4 తారీఖు నుండి 24 ఫిబ్రవరి వరకు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయం మంగళవారం ఉదయం ఈవో , దేవాలయ కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి కలిసి లెక్కించగా మొత్తం 52 రోజుల హుండి ఆదాయం 19,87,215 రూపాయలు వచ్చింది అలాగే 1.94 గ్రాముల వెండి వచ్చింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ వీరేష్, పాలక మండలి సభ్యులు, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, ఆలయ సిబ్బంది మరియు పర్యవేక్షకులు ఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని బీహార్ రెడ్డి గార్డెన్స్ పైన గల రూమ్ లో నివసించే బీహార్ రాష్ట్రానికి చెందిన రషీద్ అనే యువకుడు బాత్రూంలో రక్తపు మడుగులో అనుమానాస్పద మృతి చెంధాడు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో అస్లాం, రషీద్ మరియు షాబాజ్ అను ముగ్గురు బయటికి వెళ్లారు కానీ ఉదయం 6 గంటల సమయంలో షాబాజ రూమ్ కు వచ్చాడు తనతో పాటు వెళ్లిన రషీద్ ఖాన్ బాత్రూంలో రక్తపు మడుగులో చనిపోయి ఉన్నాడు. రషీద్ ఖాన్ శరీరం పైన గాయాలు మరియు తల పైన బలమైన గాయం మెడ చుట్టూ ఘాట్లు ఉన్నాయి. బయటికి వెళ్ళిన ముగ్గురి మధ్య ఏమైనా గొడవలు జరిగాయా అనే దాని పైన స్పష్టత రాలేదు రషీద్ ఖాన్ ను షాబాజే చంపి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రమాకాంత స్వాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

రైతుల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతుల అభివృద్యే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని రైతుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో పథకాలు తీసుకొస్తున్నారని రైతులు అభివృద్యే చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం 2,000 రైతుల ఖాతాలో జమ చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ,నరేష్ నాయక్ ,మిడ్జిల్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు అంజి, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, వస్పుల ఆంజనేయులు, శేఖర్, సైదులు, శివ శంకర్,అరవింద్, జంగయ్య, వెంకటేష్ నాయక్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

మంచి విద్య .. భవిష్యత్తుకు పునాది



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మంచి విద్య మంచి భవిష్యత్తుకు పునాది అని మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం పట్టణం లోని వివిధ ప్రభుత్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను వారు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మీ భవిష్యత్తు బాగుండాలని గౌరవ ఎమ్మెల్యే వారి సొంత నిధులతో ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందిస్తున్నారని లక్షలు ఖర్చు చేసినా ఇలాంటి అమూల్యమైన మెటీరియల్ మనకు దొరకదు అని వారు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఎమ్మెల్యే గారు ఈ స్టడీ మెటీరియల్స్ అందించారన్నారు. అందువలన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ సారి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాట్లాడుతూ మీ భవిష్యత్తు బాగుండాలని ఎమ్మెల్యే గారు కోరుకుంటున్నారని చెప్పారు. అందుకే ఎంతో ఖర్చు చేసి మీకు ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో సిఎంఓ బాలుయాదవ్, నాయకులు పాపా రాయుడు,ఖాజా పాషా, గులాం జహీర్, అంజద్, రాషెద్, అంజద్ అలి , హకీం, రాఘువ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వచ్చేనెల రెండో తేదీ నుండి ప్రారంభమవుతున్న రంజాన్ మాసం పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ గతంలో మాదిరిగానే రంజాన్ మాసానికి అధికారులు ఏర్పాట్లను రంజాన్ మాసం ప్రారంభం కు ముందుగానే పూర్తి చేయాలన్నారు. మార్చి రెండవ తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను సిద్ధం చేయాలని అన్నారు.డ్రైనేజీ సమస్య రాకుండా ,పైపు లైన్ డ్యామేజ్ ఉంటే రిపేర్ చేయాలని సూచించారు. మసీదులు, ఈద్గా కు వెళ్ళే అప్రోచ్ రోడ్లు రిపేర్ లు ఉంటే చేపట్టాలని అన్నారు.కార్యక్రమంలో ఎస్.పి.డి.జానకి ,అదనపు ఎస్పీ.రాములు, డి.ఎస్.పి. వేంకటేశ్వర్లు,అర్‌డిఓ నవీన్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరా చారి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లాపంచాయతీ అధికారి పార్థ సారథి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,ముస్లిం మత పెద్దలు యూసుఫ్ బిన్ నసీర్,అబ్దుల్ హాది, రఫిక్ పటేల్, సాద తుల్లా, తాఖి హుస్సేన్,మీర్జా ఖుద్దుస్ బేగ్,అజ్మతి,ఎం.డి.అక్బర్, ఖాజీ గౌస్ మొహి యుద్దీన్ ,ఫైజల్,జహీర్,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ పంచాయతీ కార్మికురాలు మృతి

నవాబ్ పేట : మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన మహిళ బ్యాగరి చెన్నమ్మ గ్రామపంచాయతీ కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో రోడ్డు మీద ఊడ్చుతూ చెత్తను అంటించే క్రమంలో ప్రమాదవశాత్తు తన చీరకు మంటలు రావడంతో గాయ పడ్డారు. అది గమనించిన స్థానికులు చెన్నమ్మను మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి పది గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బ్యాగరి ఆంజనేయులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఆర్టీసీ డ్రైవర్ పై దాడి

నవతెలంగాణ- నవాబుపేట

మండల పరిధిలోని సిద్దోటం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్ తాను మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి నవపేటకు ఆర్టీసీ బస్సుడ్రైవర్ గా పనిచేస్తూ మంగళవారం మండల కేంద్రము చౌరస్తాలో తన బస్సును నడుపుతుండగా ఎదురుగా వచ్చిన ఓమిని వ్యాన్ డ్రైవర్ తనకు ఎదురుగా వచ్చి అజాగ్రత్తగా నడుపుతూ బస్సుకు అడ్డగించి తనపై వాగ్వాదానికి దిగి రాయితో దాడి చేశాడని రాజు పోలీసులను ఆశ్రయించాడు .తనపై రాయితో దాడి చేసిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ -నవాబ్ పేట

మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన మందులు వెంకటమ్మ చిన్న కూతురు అయిన వనజ అత్తగారింటి నుంచి గత నాలుగు రోజుల క్రితం పోమాల గ్రామానికి వచ్చి తెల్లవారుజామున నుండి కనబడటం లేదని తల్లి వెంకటమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.తాము నిద్రిస్తున్న సమయంలో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయిందని ఎక్కడ వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని కూతురు ఆచూకీ కోసం వెతికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది.ఈ సందర్భంగా తల్లి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.


భూమి ఆధారంగానే డీసీసీబీ సేవలు

- విస్తృతపరుస్తున్న రుణసౌకర్యాలు
- ఇక నుండి అందుబాటులోకి ఆన్‌లైన్‌లు
- వచ్చే ఆరునెలల లోపు బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తాం : మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి.

డీసీసీబీ పాలకమండలి పదవీకాలం పెంచిన సీఎం రేవంత్‌రెడ్డి, సహకార శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలకు ముందు ధన్యవాధాలు. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగించేందుకే మరోసారి పదవీకాలం పొడగించారు. మంగళవారం పదవీ కాలం పొడిగించినట్లు మాకు సమాచారం వచ్చింది. ప్రభుత్వం మమ్ములను నమ్మి ఇచ్చిన బాధ్యతలను పాటిస్తూ... రైతులకు మెరుగైన సేవలు అందించి డీసీసీబీని తెలంగాణలో అగ్రభాగాన నిలబెడతామన్న నమ్మకంతో కృషి చేస్తున్నాం. ఇక ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు మాదిరిగానే ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణువర్థన్‌రెడ్డి అన్నారు. పాలక మండలి పదవీ కాలం ఆరునెలలు పొడించిన సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : పదవీ కాలం పొడిగించడంతో మీ స్పందన ఏమిటీ ?



మామిళ్లపల్లి : తక్కువ సమయంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రుణాలు ఇవ్వడంతో పాటు రికవరీ పెంచాం. భూమి కేంద్రంగా పంట రుణాలు, దీర్ఘకాలిక, స్వల్పకాలిక, కారు, ఇంటి నిర్మాణానికి విద్య, డైయిరీ, పౌల్ట్రీ వంటి వాటికి రుణాలు ఇస్తున్నాం. ఇంకా కొన్ని మద్యంతరంగా ఉన్నాయని భావించి మా పాలక మండలి పదవీ కాలాన్ని పెంచింది. అందుకే తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆబ్కారి టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలకు ధన్యవాధాలు.

నవ: మీరు రైతుల కోసం ఏలాంటి పథకాలు అమలు చేయాలని అనుకుంటున్నారు ?

మామిళ్లపల్లి : ఈనెలలోనే ప్రణాళికను తయారు చేస్తున్నాం.కొత్త పథకాలను తీసుకరావడమే గాక ఉన్న పథకాలను సరళీకరణ చేసేందుకు కసరత్తు చేస్తున్నాం. ఈ మార్చి నాటికి రూ.1565 కోట్ల లావాదేవీలు నడుస్తున్నాయి. వెయ్యి కోట్ల నుంచి 14 వందల కోట్ల వరకు తేగలిగాం. రెండు వేల కోట్ల వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.ఆగస్టు నుంచి ఫిబ్రవరి వరకు ఆరునెలల కాలంలోనే రూ. 475 కోట్ల రుణాలు అందజేశాం. 202 కోట్లు దీర్ఘకాలిక 275 కోట్లు పంట రుణాలు ఇచ్చాం.

నవ :రుణమాఫి మన జిల్లాకు ఎంత వచ్చింది. ఏలాంటి రుణాలు ఇస్తున్నారు.

మామిళ్ల : రూ. 232 కోట్ల రుణమాఫి వచ్చింది. జిల్లాలోనే అత్యధికంగా ఉప్పునుంతల, కొండనాగుల, పాన్‌గల్, కొల్లాపూర్,తెలకపల్లి మండలాలకు అత్యధికంగా ఒక్కో మండలానికి రూ. 10 కోట్లకు పైగా రుణమాఫి అయ్యింది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ఇంకా పెంచాలని చూస్తున్నాం.

నవ : ఇంకా మెరుగైన ఎటువంటి సేవలు అందజేస్తున్నారు. ?

మామిళ్లపల్లి : మిగితా వాణిజ్య వ్యాపార బాంకుల మాదిరిగానే డీసీసీబీలో రుణాలు తీసుకునేవారు ఇక నుంచి ఆన్‌లైన్ సేవలు ఉపయోగించుకోవచ్చు. గూగుల్ ప్లేను ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. దాని పూర్తి వివరాలతో నింపి మేనేజర్‌కు ఇవ్వాలి. దీంతో మనం లావాదేవీలను సులభంగా చేసుకోవచ్చు. త్వరంలోనే ఈ విధానం మన బ్యాంకుల్లో అమలు కాబోతుందని సంతోషిస్తున్నాం. లీడ్ బ్యాంకు నుంచి బయటపడ్డాం.4 శాతం లోపు ఎన్‌పీఎ తీసుకరావాలని చూస్తున్నాం.31 మార్చిలోగా తీసుకొస్తాం.రూ.41 కోట్ల రికవరీ చేశాం.ఉమ్మడి జిల్లాలో 78 సహకార సంఘాలున్నాయి. లోను ఇచ్చే అర్హత కేవలం 23 సంఘాలకే ఉంది.దీనికి 40లకు అర్హత వచ్చేలా చేశాం. మిగితా 55 సంఘాలకు రుణాలు ఇచ్చే అర్హత తీసుకొస్తాం. 2025-26 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే సరికి 2వేల కోట్ల లావాదేవీలు ఉండేలా చూస్తాం. వచ్చే ఏడాదికి రూ. 2500 కోట్ల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే రూ. 700ల కోట్లు పంట రుణాలు, 400ల కోట్లు డిపాజిట్లు, షేర్ అమౌంట్ రూ. 100 కోట్లు కల్గి ఉన్నాం. అప్పులు 1100 కోట్ల అప్పులుంటే మేము ఇచ్చింది రూ. 1600 కోట్లు .

నవ : వాణిజ్య పరంగా ఏమైన రుణాలు ఇస్తున్నారా..?

మామిళ్ల : వ్యవసాయంతో పాటు ఇతర రంగాలపై దృష్టిపెట్టాం. ధరూర్‌లో పెట్రోల్ బంకు సూపర్‌మార్కెట్‌ను ఏర్పాటు చేశాం. ఇకసొంత భవనాలు ఏర్పాటు కోసం కృషి చేశాం.ఒకశాతం మిత్తికి నాబార్డు రుణమిస్తుంది. సక్రమంగా రుణం చెల్లించక పోతే 4శాతం మిత్తి మన మీద పడుతుంది. ప్రధానంగా ఉమ్మడి జిల్లా సగం వ్యవసాయ ప్రాంతం అయితే మిగితా సగం పూర్తిగా రియల్‌ఎస్టేట్‌గా ఉంది. అందుకే మనం వ్యవసాయంతో పాటు ఇతర రంగాలపై దృష్టి పెట్టాం.

నవ : ఆదాయం ఎలా ఉంది ?

మామిళ్లపల్లి : గతంలో బ్యాంకు నష్టాల్లో ఉండేది. ఇప్పుడు 11 కోట్లతో లాభాల్లో ఉంది.దీన్ని 20 కోట్ల వరకు పెంచాలని చూస్తున్నాం. రైతులు సక్రమంగా రుణాలు చెల్లిస్తే.. ఇతర రైతులకు సౌలభ్యంతో పాటు బ్యాంకు లాభాల్లో ఉంటుంది. రైతులు ఎవరైనా తీసుకున్న రుణం చెల్లించకపోతే న్యాయపరమైన చర్యలకు పోతాం.తప్ప గతం మాదిరిగా రైతులను ఇబ్బంది పెడుతారనే ప్రచారం సరికాదు. రూ.400 కోట్ల నుంచి ఆరు వందల కోట్లకు డిపాజిట్లు పెంచుతాం.

నవ : బ్యాంకు సేవలు ఏవిధంగా పెంచబోతున్నారు.

మామిళ్లపల్లి : ఇప్పటకే 22 బ్యాంకులున్నాయి. త్వరలోనే మరో 20 పెంచబోతున్నాం. ఏప్రిల్ తర్వాత మొదల వుతాయి.ఖాతాదారులు ఉమ్మడి జిల్లాలో 3.40మంది ఉంటారు. రూ.150 కోట్లు అనామత్ ఉన్నాయి. ఒక ఖాతా 10 ఏళ్లుదాటితే అతని డబ్బులు ఆర్బీఐకి పంపుతాం. రైతు ఆ ఖాతాను పునరుద్దరణ చేసుకుంటే తిరిగి అతని డబ్బు ఆయన ఖాతాలోకి వస్తోంది. కేంద్రం మూడు శాతం రాయితీ ఇస్తోంది. దీంతో రైతులకు 25 పైసల వడ్డీ మాత్రమే పడుతోంది.

నవ : రైతులకు మీరు ఇచ్చే సలహాలు సూచనాలు ఏమిటి ?

మామిళ్లపల్లి :డీసీసీబీ 99 శాతం రైతుల క్షేమం కోరి పనిచేస్తోంది. అమలు చేసే పథకాలు సైతం వారికే ఉపయోగపడుతాయి. రైతులే బ్యాంకుకు నిధి వారే మా సంస్థ అభివృద్ధి కర్తలు. అయితే బ్యాంకు సేవలు ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కోరుతున్నాం. సమయం ప్రకారం రుణం చెల్లించి ఇతరులకు సహకరించాలని కోరుతున్నాం.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, MAHABHUBNAGAR DISTRICT AT: MAHABHUBNAGAR

I.A.No.226 of 2023

IN

O.S. No.139 of 2014

BETWEEN: -

Rachala Sathyamma ...Petitioner/Plaintiff

AND

P.Venkataiah and others ...Respondent/Defendants

NOTICE FOR APPEARANCE

To

EEDIGA SRINU GOUD, S/O RAMULU GOUD, Aged about Major, R/o Koduru,Mahabubnagar Mahabubnagar district.

That the above-named Petitioner/ Plaintiffs have filed the above I.A. No.226/2023 in O.S.No. 139 of 2014 to implead the proposed Respondent/Defendant Nos. 13 to 18 who are surviving legal heirs of deceased Respondent/Defendant Nos. 2 & 3 in the above suit for proper adjudication of the case. Despite several times deposit of process fee against you, you are avoiding receiving the notice, hence the Hon'ble Court directed the Petitioner/Plaintiff to issue paper publication against you for service of this notice to proceed with the above suit which is posted to 05-03-2025 for your appearance. As such you are hereby informed to appear before the above Hon'ble Court at 10.30 a.m., on 05-03-2025 either in person or through your Advocate duly instructed by you, otherwise, the matter will be decided as per Law.

(By the direction of the Hon'ble Court)

P. SANTHOSH KUMAR
ADVOCATE
HYDERABAD
Mobile No. 868607998

మార్చి 2న వనపర్తికి సీఎం రాక

- సీఎంను కలిసిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపనలు

నవతెలంగాణ వనపర్తి

వచ్చే నెల మార్చ్ రెండవ తేదీ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి లు కలిశారు. వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు సీఎం చేత శంకుస్థాపనలు, భూమి పూజలు చేయించినట్లు పేర్కొన్నారు ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రి కి అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు.



మార్చి 2న వనపర్తికి సీఎం రాక

నవతెలంగాణ వనపర్తి రూరల్

మార్చ్ రెండు ఆదివారం నాడు వనపర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నరసింహా నియోజకవర్గంలో 1000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు భూమి పూజలు చేయనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వనపర్తి జిల్లా ఆసుపత్రికి 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆరోగ్య శాఖా మంత్రి అంగీకారం తెలిపినట్లు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలి



నవతెలంగాణ- పాన్గల్

ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించా ల ని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశా ప్రభుత్వ పనిచేసిన పాఠశాల మీద పాఠశాల మీద నమ్మకం కలుగుతుందన్నారు. పాఠశాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ విద్యాభిమానిగా మాజీ పాఠశాల చైర్మన్గా పాఠశాల అభివృద్ధికి సహకారం అందజేసిన ఎం బాల్య నాయక్ ను ఎంఈఓ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చిట్టెమ్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం చైతన్య అరుణ నాగమణి మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు శాంతమ్మ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు

దొంగతనాన్ని చేదించిన పోలీసులు

నవతెలంగాణబి-ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో ఈనెల 23న భార్గవి నగర్ లో ప్రమీల మరి వర్ధన్ రెడ్డి ఇంట్లో మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఇంటికి ఉన్న తాళాన్ని పగలగొట్టి ఇంట్లో దేవుని గుడిలో ఉన్న స్టీలు హుండీ ఎత్తుకెళ్లడం జరిగింది. ఈ విషయంపై మనివర్ధన్ రెడ్డి ఆత్మకురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అదే రోజు సాయంత్రం ఆత్మకూరు బస్టాండులో అనుమానాస్పదంగా తిరుగుతున్నాయి బోల్లి కురుమూర్తి ని పట్టుకుని విచారించగా అతని దగ్గర స్టీల్ హుండీ లభించినది. ఇతరపై ఇదివరకే అనేక కేసులు ఉన్నట్లు ఆత్మకూరు నరేందర్, సిఐ శివకుమార్ తెలిపారు. ఇతనిపై 2010 ,2011,2012 సంవత్సరాలలో కేసులు నమోదు అయినవి. మీ తెలుగు ఒక కేసులో జీవిత శిక్ష కూడా విధించడం జరిగినది అయితే హైకోర్టును ఆశ్రయించడంతో 9 నెలల క్రితం కేసు కేసు వేయబడినది. ఆ తదుపరి ఆత్మకూరులో ఉంటూ మేస్త్రి పనస చేస్తూ జీవనం కొనసాగించేవాడు, తిరిగి డబ్బుల కోసం దొంగతనాలు పాల్పడడంతో పట్టు పడినట్లు వారు తెలిపారు.

ప్రమాదకరంగా ట్రాన్స్ఫారం

నవతెలంగాణ -పాన్గల్



మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండా లో ప్రమాదకరంగా ఉన్న ఉన్న ట్రాన్స్ఫారం తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రధాన రోడ్డుపక్కల ప్రధాన రోడ్డు పక్కన లెవెన్ కె.వి ట్రాన్స్ ఫారం ఉండడం వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉంటుంది అని ఆందోళన వ్యక్తం చేస్తూ జీవనం సాగి స్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లిన ఇంకా ట్రాన్స్ఫారం తొలగించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ఫారం ట్రాన్స్ ఫారం తొలగించాలని లేకుంటే గ్రామస్తులు ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

బీసీ సమాజ్ జిల్లా కన్వీనర్గా పలుస శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా బీసీ నూతన కన్వీనర్ గా వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పలుస శ్రీనివాస్ గౌడ్ నియామకమయ్యారు.మంగళవారం బీసీ సమాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు నుంచి నియామక పత్రం అందుకున్నారు.బీసీ బావజాల వ్యాప్తికి వనపర్తి జిల్లా మొత్తం కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు..ఈ నియామక కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు..

బ్యాంకుల సేవలు విశ్వసనీయం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ విశ్వసించదగినవని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, అసిస్టెంట్ లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఏఎల్డీఎం) సాయి చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆశా కార్యకర్తలకు ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్డీఎం మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయానికి వెండి ధర పాత్ర అందజేత

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అయ్యప్ప స్వామి ఆలయం లో గల మరకత లింగేశ్వర స్వామి శివాలయం కు, మారం యాదగిరి శెట్టి కుమారుడు మారం విజయ్ ఆయన సతీమణి ప్రశాంతి లు మూడు లక్షల 50 వేల విలువగల మూడున్నర కిలోల వెండి ధర పాత్ర ను ఆలయానికి అందజేశారు. అడిగిన వెంటనే ఇచ్చినందుకుగాను అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు బొల్లంపల్లి నగేష్, గట్టు వెంకన్న గురుస్వాములు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వెండి ధర పాత్రను మారం విజయ్ తరఫున నుంచి కమతం చెన్నయ్య స్వామి, ఆర్.బి రవి సాగర్, సందీప్ శర్మ లు ఆలయ అధ్యక్షులకు అందజేశారు.

డిజిటల్ అరెస్టు లు మోసపూరితం

నవ తెలంగాణ- వనపర్తి

అపరిచితులు వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని చెబితే భయభ్రాంతులకు గురి కావద్దని అసలు డిజిటల్ అరెస్టులు ఉండవు అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. పెద్దమందడి మండలంలో వెల్టూర్ గ్రామంలోని బాలికల మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ స్కూల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా వి రజిని పాల్గొని ప్రసంగించారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు పై, సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం, పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టాలపై వివరించారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ పరీక్ష సమయంలో పిల్లలు ఒత్తిడికి గురికాకుండా ఉదయం వ్యాయామం చేయాలని సూచించారు. విద్యార్థులు టైం టేబుల్ ను తయారు చేసుకొని చదువుకోవడం వలన మంచి ఫలితాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లార్డ్స్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం తగదు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు ఆదేశం

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్లపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, వేగంగా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో జంగిడిపురం ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బ్లాక్ ల వారీగా పన్నువసూళ్ల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇచ్చి వేగంగా పన్నులు వసూలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉదయం 7 గంటలకు పురపాలక కార్యాలయంలో హాజరు వేసి క్షేత్రస్థాయిలో విధులకు హాజరై పన్నుల వసూలు మొదలు పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. పేమెంట్స్ ఏ విధంగా తీసుకోవాలని విషయంపై వారికి అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బకాయిలు



ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మెసేజ్ ల ద్వారా కూడా బకాయిదారులకు పన్ను చెల్లింపు పై సందేశాలను పంపించాలని సూచించారు. అదేవిధంగా, అన్ని బ్లాక్లలో పన్నువసుళ్ళకై ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని పనితీరును సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక పురపాలక పరిధిలో నల్లచెరువు ట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధి పనుల కోసం వేగంగా టెండర్లను పిలిచి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకి ఆదేశించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఇతర పురపాలక సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీ కాంత్

నవ తెలంగాణ వనపర్తి

రానున్న రాష్ట్ర బడ్జెట్లో తెలంగాణ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీ కాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా రెండవ మహాసభలు మంగళవారం నిర్వహించారు. జిల్లా రెండవ మహాసభలకు రాఘవ, మల్లేష్ అధ్యక్ష్యవర్గం గా వ్యవహరించారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల ఎస్ఎఫ్ఐ పథకాన్ని జిల్లా అధ్యక్షులు రాఘవ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కార్యదర్శి డి.కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను, విద్యారంగాన్ని అభివృద్ధి చేయాడానికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్, వసతిగృహాలు సమస్యలు, పెంచిన మెనూ అమలు, అద్దెభవనాలు



నడుస్తున్న వసతిగృహాలకు సొంత భవనాలు, విద్యాభరోసా తదితర హామీలను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విధంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఎం.ఆది నిర్మాణ, కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టారు.ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డి బాల్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, రమేష్, మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు.

చెరుకు రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయాలి

నవతెలంగాణ- ఆత్మకూరు

రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బర్ తెలంగాణ చెరుకు రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కృష్ణవేణి సుగర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ గారికి చెరుకు రైతుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ గార్లు మాట్లాడుతూలి చెరుకు పండిస్తే లక్షల రూపాయలు లాభం వస్తుందని యాజమాన్యం అధికారులు చెబితే 2010-11 సంవత్సరం నుండి చెరుకు పంటను రైతులు పండించడం ప్రారంభించారు మొదట్లో డ్రిప్పు సబ్సిడీ, విత్తన సబ్సిడీ, పెట్టుబడి సాయం ఇలా అనేక రకాల సహకారాలు రైతులను నమ్మి చాలామంది రైతులు చెరుకు పంటను సాగు చేశారు. కానీ ఇప్పుడు అన్ని రకాల సబ్సిడీలు ఎత్తివేసి మద్దతు ధర ఇవ్వకుండానే చెరుకు కటింగ్ చేశారు అయినప్పటికీ ఎనిమిది సంవత్సరాల నుండి ఎరువుల ధరలు పురుగుమందులు ధరలు కోత కూలీలు ధరలు పెరిగినప్పటికీ ఫ్యాక్టరీ నమ్మి మద్దతు ధర ఇస్తుందని ఆశించి అన్నిటిని తట్టుకొని సాగు చేస్తున్నారు. కానీ మద్దతు ధర కూడా ఇవ్వడం లేదు. రైతులుగా మేము అడుగుతే రికవరీ ప్రకారం ఇస్తామనడం ఎంతవరకు సమంజసం రికవరీ అంశం పరిశ్రమకు సంబంధించింది. ఇందులో రైతులకు రికవరికి ఎలాంటి సంబంధం ఉంది. మీరు ఇచ్చిన విత్తనమే రైతులు సాగు చేస్తున్నారు. మీరు పర్మిట్ చేస్తేనే రైతులు కట్ చేస్తున్నారు. కావున మద్దతు ధర వెంటనే రైతులకు ఇవ్వాలి. చెరుకు పంట



కటింగు జరిపి 40 రోజులు గడుస్తున్న రైతుల అకౌంట్లో డబ్బులు జమ కానందుకు రైతులు ఆందోళనలు గురవుతున్నారు. కావున చెరుకు కటింగ్ చేసిన 15 రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు వేయాలి, ఆలస్యమైనచో 16శాతం వడ్డీతో ఇవ్వాలి. షురిటీ కింద పరిచయం లేని రైతులతో ఫీల్డ్ మ్యాన్లు సంతకాలు చేయించడం ఆపాలి. ఇప్పటివరకు సూర్యుడి కింద పట్టుకున్న డబ్బులను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలి. అధిక టన్నుజే మరియు రికవరీ వచ్చే విత్తనాన్ని మాత్రమే పరిశ్రమ వారు సరఫరా చేయాలి. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్, చెరుకు రైతు సంఘం జిల్లా నాయకులు అరుణ్ కుమార్, వెంకట్ రాములు, వెంకటేశ్వర్లు, శివలక్ష్మి ,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రి స్థాయి పెంపునకు ఆరోగ్యశాఖ గ్రీన్ సిగ్నల్



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిని 500 పడకలకు పెంచుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంగీకారంతో గ్రీన్ సిగ్నల్ లభించిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాదులోని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం కలిసి ఆసుపత్రి పడకల పెంపు పై చర్చించి ప్రతిపాదనను అందజేశారు. దీంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అంగీకారం తెలిపారని పేర్కొన్నారు. మార్చి 2న తేదీన ముఖ్యమంత్రి తో కలిసి ఆస్పత్రి నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. అలాగే పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రికి సైతం మంత్రులు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు

మార్చి రెండవ తేదీన వనపర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు హాజరైపల్లి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని, తమ ప్రతిపాదనలు అంగీకరించి అభివృద్ధికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో సోమవారం మండల అధికారులు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీపాద, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు మగపిల్లలతో సమానంగా స్వేచ్ఛని ఇవ్వాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

తల్లిదండ్రులు ఆడపిల్లలకు మగపిల్లలతో సమానంగా స్వేచ్ఛని ఇవ్వాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 2015 జనవరి 22న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వారోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే భేటీ బచావో బేటి పడావో వారోత్సవ కార్యక్రమాన్ని మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు, మహిళా పోలీస్ సిబ్బందితో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ సరేష్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ శాఖ అధికారి, సుధారాణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాంబాబు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చెన్నమ్మ తామస్, సూపరిండెంట్ అరుంధతి, సీనియర్ అసిస్టెంట్ అప్సర్, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, పోలీసు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

చిన్నారెడ్డిని విమర్శిస్తే పదవులు రావు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

చిన్నారెడ్డిని విమర్శిస్తే పదవులు రావు ప్రజా ఆశీస్సులతో పదవులు వస్తాయని, వలస వాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో పార్టీకి మనుగడ ఉండదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి జోడో యాత్ర, వరంగల్ డిక్లరేషన్, గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేస్తూ నియోజకవర్గంలో ఒక్కొక్క ఇల్లు నాలుగు సార్లు తిరిగి పార్టీ క్యాడర్ను నిలబెట్టి గెలుపు గ్రాఫ్ ను పెంచారని ఆ గ్రాఫ్ తోనే మెగా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని ఇవన్నీ మరిచి. సోమవారం నాడు విలేకరుల సమావేశంలో గోపాల్పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.సతీష్ ఇలా రెడ్డి సర్పంచిగా పోటీ చేసే సమ యంలో ఆయనకు పోటీగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారని. సత్య షీలా రెడ్డి చిన్నా ఒడ్డిని నేను ఎలాగైన సర్పంచ్ గా గెలవాలని దానికి మీ సహాయం కావాలని చిన్నారెడ్డిని ప్రాధే పడితే సుధాకర్ రెడ్డి లోక్నాథ్ రెడ్డి దగ్గర బంధు కావడంతో లోక్నాథ్ రెడ్డితో మాట్లాడి సుధాకర్ రెడ్డిని విడ్రా చేయించాడు. కాబట్టే ఆరోజు సర్పంచిగా గెలిచారన్న విషయం ఆయన గుర్తు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లేవారు చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో గోపాల్పేట్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రడ్డి ,బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి , కాంగ్రెస్ నాయకు రాలు లీలావతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు యాదవ్, వనపర్తి మున్సిపల్ వైస్ కమిషనర్ బి కృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్, సేవాదళ్ అధ్యక్షుడు జానకిరాములు, వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, మహిళా అధ్యక్షురాలు జయమ్మ, ఉన్నారు.

ఎన్ హెచ్ సి కార్యకర్తలు, ఆయాలకు వేతనాల పెంపు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్హెచ్సి కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు అంగన్వాడీలతో సమానమైన వేతనాలను పెంచబోతు న్నామని సీఈఓ సెర్ఫ్ దివ్య హామీ ఇచ్చారని ఎన్పిఆర్డి వనపర్తి వనపర్తి జిల్లా కార్యదర్శి నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ హెచ్ సి లకు వేతనాలు పెంచాలని కోరుతూ ఎన్ పి ఆర్ డి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2025 ఫిబ్రవరి 24 న సీఈఓ సెర్ఫ్ డి దివ్య ను కలిసి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. చర్చల అనంతరం సీఈఓ దివ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు అంగన్వాడీ టీచర్, ఆయాలకు చెల్లిస్తున్న వేతనాలతో సమానంగా పెంచుతున్నామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.. సీఈఓ ను కలిసిన ప్రతినిధి బృందంలో ఎన్.వి.ఆర్.డి రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, ఎన్ హెచ్ సి కార్యకర్తలు ఏ లక్ష్మి, మంగమ్మ, శిరీష, రోజా, సునీత పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో వసతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పెబ్బేర్ మండలంలో ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ విశాలమయిన ప్రాంగణంలో ఏర్పాటు చేయబడ్డ మోడల్ స్కూల్లోని వసతులను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. కంచిరావుపల్లి, శేరుపల్లి,కిష్టారెడ్డి పేట,చెలిమిల్ల,నాటవెళ్లి ,నాటవెళ్లి తాండ, మిరాశిపల్లె,విలియం కొండ, ముమ్మాళపల్లి,బునాదిపురం,రంగాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రచారం చేశారు.ఈ ప్రచారంలో అధ్యాపకులు హఫీజ్ ,రవికుమార్ ,హేమలత,కమలాకర్ లు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవ తెలంగాణ పెబ్బేరు



పెబ్బేరు మండలంలోని పాత పల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో పాతపల్లి ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలో మంగళవారం ప్రారంభ మయ్యాయి. కార్యక్రమంలో శ్రీరంగా పురం సింగిల్ విండో అధ్యక్షులు జగన్నా థం నాయుడు, మాజీ సర్పంచ్ రవీం దర్ నాయుడు, పెబ్బేరు మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యం.రాజేష్, జిల్లా సెక్రటరీ యు.శివకుమార్, శివ, గుడిసె రమేష్ కుమార్, నరేష్, అనిల్, చంద్రశేఖర్, వెంకటయ్య నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

నవ తెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోనే ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికల) యందు మంగళవారం స్వయం పరిపాలన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ గా ఎస్ పవన్, జిల్లా విద్యాధికారిగా మేఘన, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రీలక్ష్మి బాధ్యతలను చక్కగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బాలరాజు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మదిలేటి, పిల్లల తల్లిదండ్రులు హాజరై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సి బాలస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 2 న ధర్నా గోడపత్రిక విడుదల



ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఎస్ విధానం రద్దు చేయాలని మరియు యుపిఎస్ పై యుద్ధభేరి ప్రకటిస్తూ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మార్చి 2 వ తారీకు ఆదివారం చేపట్టబోయే ధర్నా కార్యక్రమం పోస్టర్ను. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ , చెన్నయ్య ,జయమ్మ త్రివేణి, ం పాల్గొన్నారు.

బిచ్చన్న రాజ్ కుమార్ నాయుడుకు ఘన నివాళి

నవతెలంగాణ వీపనగండ్ల

చిన్నంబావి మండల పరిధిలోని ఇప్పుడే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు తండ్రి రంగ స్వామి అనారోగ్యంతో మరణి ంచారు, అదేవిధంగా చిన్న దగడ గ్రామంలోని చింతల రోశయ్య మృతి చెందడం జరిగింది. విష యం తెలుసుకున్న కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ చంద్రారెడ్డి , ఉమ్మడి మండల జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు తేజ రెడ్డి రైతుబంధు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న రాజ్ కుమార్ నాయుడు మృతుల మృతదేహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు



బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజానికానికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియ చేయడం ఏమనగా మా క్లయింట్ అయిన శ్రీ చింతకాయల వెంకటేష్ తండ్రి సి.రాములు నివాసం పెబ్బేర్ టౌన్ అండ్ మండలంగా గల వారు తేది: 21-02-2025 న బ్యాంకు లోన్ నిమిత్తమై తన ప్లాట్ కి సంబం దించిన ఒరిజినల్ డాకుమెంట్స్ ను తీసుకొని పెబ్బేర్ బస్స్టాండ్ నందు బస్ ఎక్కుతుండగా ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెంబర్: 12852/2006,11653/2017, 11938/2017 గలవి పోగొట్టుకొని పోయినది. మరియు నా క్లయింట్ ఎంత వెతికినా దొరకలేదు. కావున పెబ్బేర్ పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ చేయగా పెబ్బేర్ పోలీస్ వారు యిట్టి డాక్యుమెంట్స్ పోయినాయి అని తేది: 24-02-2025 న మిస్సింగ్ సర్టిఫికెట్ ఇవ్వడమైనది.కావున సదరు నెంబర్ గల ఒరిజినల్ ప్లాట్స్ డాక్యుమెంట్స్ ఎవరికైన దొరికిన యెడల దానిని ఈ క్రింది అడ్రస్కు తెచ్చి ఇవ్వగలరని ఈ బహిరంగ ప్రకటన ద్వారా కోరడమైనది.

మరియు యిట్టి డాక్యుమెంట్స్ ను ఎవరైనా దుర్వినియోగం చేసిన, యితరులకు తాకట్టు పెట్టిన, అవి చెల్లనేరవు మరియు అట్టి వారిపై చట్ట పరంగ చర్యలు తీసుకొనగలము మరియు యిట్టి డాక్యుమెంట్స్ను మా క్లయింట్ ఎవ్వరికిని డిపాజిట్ చేయలేదు అని తెలిపినాడు ఒకవేల ప్రైవేట్ బ్యాంకుల యందు గాని, ప్రభుత్వ బ్యాంకుల యందు గాని ఫైనాన్సు కంపెనీల యందు గాని డిపాజిట్ చేయబడిన అట్టి వారు తమ అభ్యంతరాలు వ్రాత పూర్వకంగ సాక్షాధారములతో ఈ బహిరంగ ప్రకటన వెలువడిన తేది నుండి 7 దినములలో మా ఆఫీసుకు వచ్చి తెలుపగలరు.

భవదీయ
ఎ. బాలయ్య బి.ఏస్ సి. బి.ఎల్
అడ్వకేట్ & నోటరీ
బండార్నగర్,
నీయర్ మీ సేవ, వనపర్తి టౌన్ &
మండలం వనపర్తి జిల్లా – 509103
సెల్ : 9396323330.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | www.navatelangana.com

పెండింగ్ కూలీ డబ్బులు విడుదల చేయాలి

- వ్య.కా.స. మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

2022 నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులు తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు జల్లాపురం సురేందర్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం పది మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ సమావేశం జి.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులు జి.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యక్షులు కురుమయ్య, సహాయ కార్యదర్శి నాగరాజు, సభ్యులు అంకమ్మ, దేవమ్మ, మైసమ్మ శివుడు, వెంకటయ్య, తిప్పన్న ఎన్నుకున్నారు. ఈ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు గత 2022 నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు. కానీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ, కుంటి సాకులు చెబుతూ ఇప్పటివరకు చాలామందికి కూలీ డబ్బులు కూలీలకు ఇవ్వలేదన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు డబ్బులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలో ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభ వెలికి



నవతెలంగాణ-ఉప్పునుంతల

చిట్టి బుర్రలకు పదును పెట్టారు. అద్భుతమైన ఆవిష్కరణలు రూపొందించి అబ్బుర పరిచారు. మంగళవారం ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ఎంఈఓ చంద్రశేఖర్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భాగ్యరేఖ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం

- బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్



నవతెలంగాణ-అచ్చంపేట

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. మంగళవారం అచ్చంపేటలో భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటాన్ని పూలతో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే తెలంగాణ ప్రాంతంలో 26 పాఠశాలలు స్థాపించి బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులకు, బాలికలకు వేల మంది విద్యార్థులకు విద్యను భాగ్యరెడ్డి వర్మ అందించాలని గుర్తు చేశారు. అదేవిధంగా సామాజిక రుగ్మతలైన జోగిని వ్యవస్థ, మద్యపాన నిషేధం, కుల వివక్షతకు వ్యతిరేకంగా, మూఢనమ్మకాల నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, సమాజ చైతన్యానికి బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారుమొళ్ళ రవిందర్, జిల్లా కోశాధికారి ఎల్లికంటి కరుణాకర్, వివిధ మండల నాయకులు మొక్కురాల శ్రీనివాసులు, కుంద వెంకటేష్, భూతం భూపతి కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ తల్లి పండుగ

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడ్డ ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవం పండుగకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గుడి నిర్వాహకుల ఆహ్వానం మేరకు మంగళవారం ఎల్లమ్మ దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నూతన గుడి నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే తన వంతు సహాయంగా రూ.5లక్షలు విరాళంగా ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు. మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సోమిశెట్టి రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు కర్నాకర్ రెడ్డి, వినాయక రెడ్డి, పలు గ్రామాల బీఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

'పేదలకు సేవ చేయడమే అనిల్ రెడ్డి లక్ష్యం'



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆపద్బాంధవుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం ఊరుకొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన మరికంటి నరసమ్మ(55) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణమే స్పందించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి రూ.5వేల ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గెలవలయ్య, జిల్లెల్ల వెంకటయ్య, రంగ తారకేష్, కే.జంగయ్య, నాగేందర్, జంగయ్య రాములు, కాసిం, వెంకటయ్య, బలరాం పాల్గొన్నారు.

నేడు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలపురం గ్రామంలో మహాశివరాత్రి పండుగ బుధవారం సందర్భంగా శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ వి.సత్యం, ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 9గంటల నుంచి పార్వతి పరమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం మహా నివేదిక, మంగళహారతి, అలాగే తీర్థ, ప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

పెరటి కూరగాయల సాగుపై అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో పెరటి కూరగాయల సాగుపై అవగాహన, ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలను ఇంటి పెరట్లో సాగుచేసుకొని రైతులకు కూరగాయలపై పెట్టే ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పాలెం మాట్లాడుతూ ప్రస్తుతం కూరగాయల పంటల్లో అధిక పురుగు మందులు వాడటం వలన మానవ ఆరోగ్యం దెబ్బతినే అనేక రోగాలు వస్తున్నాయన్నారు. కాబట్టి ఇంటికి సరిపోయే అన్ని రకాల కూరగాయలను ఇంటి పెరట్లో సేంద్రీయ విధానంలో సాగు చేసుకుని పోషకాహార భద్రత పెంచుకోవడమే కాకుండా వ్యయం తగ్గించడం ద్వారా స్వయం ఉపాధి పెంచుకోవాలని సూచించారు. తక్కువ స్థలంలో సులభంగా పెరిగే టమాట, వంగ, మిరప, బెండ, కాకర, క్యారెట్, కొత్తిమీర, పుదీనా లాంటి ఆకు కూరగాయలను సాగు చేసుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా 10 రకాల కూరగాయల విత్తనాలు కలిగిన ప్యాకెట్లను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో కె.వి.క శాస్త్రవేత్తలు రాజశేఖర్, రామకృష్ణ, శైల, వసంతాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు

ఉద్యోగుల తరహాలో వేతనాలు చెల్లించాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్



నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కార్మికులకు వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ 2025 జనవరి నెల నుంచి గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు నేరుగా రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్‌లలో జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రెండు నెలలు కావస్తున్న వేతనాలు అకౌంట్ ద్వారా చెల్లించడం లేదన్నారు. ఎస్‌టీఓలలో నిలిచిపోయిన కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, పంచాయతీల బ్యాంకు ఖాతాలను ఫ్రీజింగ్ తీసివేయాలని, ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒకపూట మాత్రమే పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించడం లేదని, కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్మికులకు ఇచ్చిన హామీని ప్రతినెల జనవరి నుంచి నేరుగా కార్మికుల ఖాతాలో ఒకటో తారీకు నాడు జమ చేస్తామన్న వేతనాలు వెంటనే జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయకుండా రెండు నెలల నుంచి కాలయాపన చేస్తుందని వెంటనే కార్మికుల అకౌంట్‌లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికుల పని వేళల్లో మరణిస్తే ఇన్సూరెన్స్ సౌకర్యం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏ కార్మికునికి ఎలాంటి ప్రమాదం జరిగిన 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్న మాటను ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేసి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్చి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పెరుగుతున్న ధరల కనుగుణంగా పంచాయతీ కార్మికుల జీతభత్యాలు పెంచే విధంగా బడ్జెట్ కేటాయించి నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, బడ్జెట్ కేటాయింపులు జరగాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. నిరంతరం గ్రామాలను పారిశుద్ధ్యం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల బాగోగులు పట్టించుకునేటట్టు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నామని, ఒకవేళ ప్రభుత్వమే అలాంటి చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ రూపొందించి ఆందోళన పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశు, మల్లేష్, కోశాధికారి చిట్టెమ్మ, వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాలస్వామి, తిమ్మయ్య, సుల్తాన్, నిరంజన్, ఇసాక్, వెంకటేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనే ధ్యేయంగా అభ్యసన సాగాలి

- కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్



నవతెలంగాణ-బిజినేపల్లి

లక్ష్య సాధనే ధ్యేయంగా విద్యాభ్యాసన సాగించాలని ఎస్వీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ అన్నారు. మండలంలోని పాలెంలోని ఎస్వీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశాని మొదటి సంవత్సరం విద్యార్థులు మంగళవారం బాలాజీ గార్డెన్‌లో నిర్వహించారు. సమావేశానికి హాజరైన ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్, విశ్రాంత డీఐఈవో తూడి హనుమంత్ రెడ్డిలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్ విద్య అత్యంత కీలక ఘట్టమన్నారు. ఇంటర్‌లో చూపే ప్రతిభ, క్రమశిక్షణ, నేర్చుకోవాలన్న తపన భవిష్యతులో పురోగమించేందుకు నిచ్చెనలా ఉపయోగపడుతాయన్నారు. విద్య, క్రీడలు ఏ రంగంలో ప్రతిభ, నైపుణ్యాలు ఉంటే ఆ రంగాన్ని ఎంపిక చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి, చదువుకున్న కళాశాలకు పేరు తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాలలో సోమవారం నిర్వహించిన వివిధ ఆటలు, ఇతర పోటీల్లో ప్రతిభ కనబర్చిన 130 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అలాగే కళాశాల క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన రాజును కళాశాల ఛాంపియన్‌గా ఎంపికచేసి ప్రత్యేక బహుమతి అందజేసి అభినందించారు. అలాగే భవిష్యతుల్లో క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో బహుమతులు, రివార్డులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మదన్మోహన్ రెడ్డి, బండి నరసింహ, ఎండీ గౌస్, గోపి, వినోద్, రాములు, రామకృష్ణ, వెంకటయ్య, రేవతి సిబ్బంది సాయిలు, బాలమ్మ, రాజు తదితరులు ఉన్నారు.

గుండాల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం









నవతెలంగాణ-వెల్దండ

మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. శివరాత్రి పండుగ సందర్భంగా కళ్యాణ మహో త్సవంతో ప్రారంభమైన వేడుకలు 15 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాటు సిద్ధం చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన గుండాల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 50మంది పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు.

గుండాల ఆలయానికి స్టీల్ రెలింగ్ విరాళం..

మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామ లింగేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం చుట్టూ రూ.25వేల స్టీల్ రెలింగ్‌ను మండల పరిధిలోని అల్లం తోట బావి తండాకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ విస్లావత్ శక్రు నాయక్ మంగళవారం విరాళం అందజేశారు. ఆలయాల ఎదురుగా ఉన్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణం చుట్టూ సొంత ఖర్చులు వేచించి స్టీల్ రెలింగ్ ఏర్పాటు చేశారు. దేవాలయ అభివృద్ధికి తనవంతుగా సహకారం అందించేందుకు ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ దాత శక్రు నాయక్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గుండాల ఆలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్, అంజయ్య, మల్లేష్ యాదవ్, ఆలయ పూజారులు నరహరి, సంతోష్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

'సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై రామన్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి పరిస్థితులలో అమాయక ప్రజలను సైబర్ కేటుగాళ్లు మోసం చేస్తున్నారని, అమాయక ప్రజల కష్టార్జితాని దోచుకుంటున్నారని, అటువంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చి ఏవైనా అకౌంట్, ఆధార్ కార్డు, ఓటీపీలు లాంటి సమాచారాన్ని అడిగితే వారికి చెప్పకూడదని, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలపాలని వారు తెలిపారు. అలాగే డ్రగ్స్, సంబంధిత మత్తు పదార్థాల నుంచి యువత దూరంగా ఉండాలని, వాటి బారిన పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని వారన్నారు.

సమాజంలో సగం.. అవకాశాల్లోనూ సగం

- కల్వకుర్తిలో, పరిసర ప్రాంత మహిళల కోసమే
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుసుకోవాలి
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్, సీఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కుటుంబంలో ఒక స్త్రీ విద్యా విద్యావంతురాలయినా.. ఉద్యోగం పొందినా ఆ కుటుంబం సగర్వంగా జీవనాన్ని కొనసాగిస్తోంది. తనబిడ్డలను ఉన్నత రంగాల వైపు తీర్చిదిద్దుతారనడంలో సందేహం లేదు. అయితే మొన్నటి వరకు మహిళలను వంటింటికే పరిమితం చేసిన సమాజంలో మహిళ సైతం ఆర్థికంగా రాణించాలన్న ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా మహిళలకు జాబ్‌మేళా ఏర్పాటు చేశారు ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి. మొన్న కల్వకుర్తిలో జాబ్‌మేళా ఏర్పాటు చేసి సుమారు 300ల మందికి కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో ఆ మహిళల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ఇంట్లో భర్తతో పాటు భార్య సంపాదిస్తే.. ఆ కుటుంబంలో పిల్లల చదువు, వైద్యంతో పాటు అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. అందుకే ఐక్యతా పౌండేషన్ ద్వారా కల్పించే ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐక్యతా పౌండేషన్ టీం కోరుతోంది.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్..

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. సహకారం తొలి, మలి జాబ్‌మేళాతో మహిళాలోకం ఆనందం వ్యక్తం చేస్తోంది. మహిళా జాబ్ మేళా మార్చి 2న ఆదివారం ఉదయం 10గంటలకు ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం సమీపంలో జాబ్‌మేళా ఏర్పాటు చేశారు. తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ కేవలం మహిళలకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ జాబ్‌మేళా నిర్వహించారు. బస్సు సౌకర్యం ఉచిత భోజన వసతి ఇన్స్యూరెన్స్ సౌకర్యం తధితర సౌకర్యాలను సైతం కల్పించారు. అర్హతలు 10వ తరగతి పాస్‌ఫెయిల్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ పాస్‌ఫెయిల్, 18 నుంచి 33 వయసు కల్గిన మహిళలకు ఇక్కడ జాబ్‌మేళాలో అవకాశం కల్పించారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గం వివిధ గ్రామాల నుంచి 100 మందికిపైగా మహిళలు ఉద్యోగంలో చేరి రోజువారి విధులకు హాజరవుతున్నారు. ఈ అవకాశాన్ని ఆమనగల్ పట్టణ, పరిసర ప్రాంత మహిళలందరూ సద్వినియోగం చేసుకోగలరని మనవి.

సంక్షేమంలో ఐక్యతా పౌండేషన్ మేటి..

ఐక్యతా పౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే సంక్షేమ పథకాల వల్ల అనేక మంది లబ్దిపొందుతున్నారు. గతంలో శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి చికిత్సకు వేల మంది వచ్చి తమ కంటి రుగ్మతలను తగ్గించుకున్నారు. కొంతమంది ఆపరేషన్లు, మరికొంత మందికి అద్దాలు అందించారు. భోజనం పెట్టి ఉచిత చికిత్స చేసి ఏలాంటి రుసుము లేకుండా ఆపరేషన్లు చేయడం ఖర్చుతో కూడిన పని. ఖర్చును లెక్క చేయకుండా సాహసోపేతంగా నిర్వహించే సంక్షేమ పనులు ఐక్యతా పౌండేషన్‌కే సాధ్యమని పలువురు అభినందిస్తున్నారు. మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, అంబులెన్సుల ఏర్పాటుతో పాటు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలకు మౌళిక వసతులు ఏర్పాటు తాగునీటి సౌకర్యం కల్పించడానికి ఆయన ప్రాధాన్యత ఇచ్చారు. ఇంకా దేవాలయాల పునరుద్ధరణ కొత్త ఆలయా నిర్మాణం చేయడంలో ఆయనకు ఆయనే సాటి.



మహిళా సాధికారిత కోసమే..



ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం మొత్తం బాగుపడుతుంది. పిల్లల చదువు, పెండ్లీలు, వైద్యం తధితర ఏ ఖర్చులయినా సునాయసంగా చేసుకోగలదు. సమాజం ప్రతిదీ ఖర్చుతో కూడుకున్న సమయంలో మహిళలకు జాబ్ అత్యావసరమని భావించి వారికోసం ప్రత్యేకంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం. ఈ సదవకాశాన్ని ప్రతి ఒకరు ఉపయోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని కోరుతున్నాం.

– సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ

విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలి

- మండల విద్యాధికారి మురళీమోహన్ గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో పాటు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని.. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యాధికారి మురళీమోహన్ గౌడ్ అన్నారు. మంగళవారం ఊరుకొండ మండలం ఊరుకొండ పేట ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చక్కటి వేషధారణతో విద్యాబోధన చేసి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా విషిత, కలెక్టర్‌గా సహిస్తనాజ్, డీఈవోగా అలీనా బేగం, ఎంఈఓగా నిషాత్ సుహాన, ఎంపీడీవోగా రిషిక, మరో 15 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధనలో చక్కటి ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ రూపస్, ప్రధానోపాధ్యాయులు అలివేలమ్మ, ఉపాధ్యాయులు పాండు, రమేష్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, శ్వేతా రాణి, రవీందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనరేటర్‌లో చీర చుట్టుకోని మహిళ మృతి

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం పూర్య నాయక్ తండాకు చెందిన జరుపుల బుజ్జి(38) పెళ్లి ఊరేగింపు డీజే జనరేటర్ యంత్రంలో చీర చుట్టుకొని ప్రమాదవశాత్తు మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. పూర్వ తండాకు చెందిన జరుపుల వెంకట్రాం తన కుటుంబ సభ్యులతో కలిసి వారి బంధువుల పెళ్ళికి ఈరాట్వానిపల్లి గ్రామానికి ఈనెల 24న వెళ్లారు. పెళ్లి అనంతరం రాత్రి 8:30 గంటల సమయంలో పెళ్లి ఊరేగింపులో జరుపుల వెంకట్రాం భార్య జరుపుల బుజ్జి ఊరేగింపు చూస్తుండగా ప్రమాదవశాత్తు డీజే పక్కన ఉన్న జనరేటర్ ఫ్యాన్లు ఆమె చీర చిక్కుకొని ఆమె జనరేటర్‌కు తాకడం వలన తలకు, మెడకు, ఇతర శరీర భాగాలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే ఆమెకు యెన్నం ఆస్పత్రి వెల్దండ, అక్కడి నుంచి యశోద ఆస్పత్రి మలక్‌పేట్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరుసటి రోజు మంగళవారం ఉదయం 4గంటలకు ఆమె చని పోయిందని తెలిపారు. ఆమె భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అభయుడి గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల కేంద్రంలోని ఆనందగిరి గుట్ట సమీపంలో రాతితో నిర్మిస్తున్న అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్, మాజీ జడ్పీటీసీ సుధా పరిమళ దంపతులు రూ.లక్షా 16వేలు, భవానీ వైన్స్ సిండికేట్ నుంచి మరో రూ.లక్షా16వేలతో కలిపి రూ.2లక్షల 32వేల చెక్కులను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృ ద్ధికి తోడ్పాటు అందించిన బాల్‌రాజ్ గౌడ్ దంపతులకు, భవానీ వైన్స్ సిండికేట్ అనిల్ గౌడ్, గంగనమోని రాములు, సుభాష్ గౌడ్, జీకే.దామోదర్ గౌడ్, అర విండ్ రెడ్డిలకు అభయుడి కృప, కటాక్షాలు ఉండాలని వేడుకున్నారు.

'మురుగు కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలి'

నవతెలంగాణ-కొల్లాపూర్



మురుగు కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం మూడో వార్డులో మురుగు కాలువ నిర్మాణం చేపట్టేందుకు జేసీబీతో తీసిన కాలువలను డీకే మాదిగ మహిళలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ చేపట్టేందుకు జేసీబీతో కాల్వలు తీసి నిర్మాణాలు చేపట్టకుండా అలాగే వదిలేయడంతో కాలనీలో మురుగునీరు చేరుకొని దుర్వాసన వెదజల్లుతూ దోమలతో రాకపోకలకు కాలనీవాసులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టర్లు, అధికారులు తక్షణం చర్యలు చేపట్టి నిర్మాణాలను పూర్తి చేయలని, లేదంటే ఎవరి ఇంటి ముందు కాలవను వారమే పూడ్చి వేసుకుంటామని హెచ్చరించారు. దళిత వాడ కాబట్టి నిర్లక్ష్యంతో పనులు చేపట్టడం లేదని, గత ప్రభుత్వంలో రెండు, మూడు వార్డులకు సుమారుగా 8 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ నేటి ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయలేకపోతుందని ఎద్దేవా చేశారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు .. గిరిజన గురుకుల విద్యార్థులు



నవ తెలంగాణ - ధన్వాడ

హర్యానా నెట్‌బాల్ సంఘం, జాతీయ నెట్ బాల్ క్రీడా సమైక్య సంయుక్తంగా ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు సీనియర్ సెక్టార్ స్కూల్ కలంగా భవానీ హర్యానాలో నిర్వహించే 3వ జూనియర్ ఫాస్ట్ 5 జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరి జన గురుకులంలో చదువుతున్న బాలరాజు రాకేష్‌లు ఎంపికయ్యారు. 1నుంచి 3 మార్చ్ వరకు నిర్వహించే 1వ జూనియర్ మిక్స్ జాతీయస్థాయి నెట్బాల్ పోటీలలో పాల్గొనడానికి త్రిశాంత్ హరీష్‌లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. క్రీడాకారులు ఎంపిక పట్ల పీడీ నిర్మల్ కోచ్ డాక్టర్ రామ్మోహన్‌గౌడ్ పీఈటీ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్ , ఉపాధ్యా యులు , విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు గాయత్రి ఎంపిక



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్రస్థాయి సై క్లింగ్ పోటీలకు చిన్న పొర్ల గ్రామానికి చెందిన గాయత్రి ఎంపికైనట్లు గాయత్రి తల్లిదండ్రులు శంకర్ రావు సరిత తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన గాయత్రి ని మంగళవారం మక్తల్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.గోపాలం శాలువా, మెడల్‌తో ఘనంగా సన్మానించి, అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రస్థాయి సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీ .మల్లారెడ్డి , బీ. విజయ కాంతారావు ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీ. గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 9న నారాయణపేట జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు(వుడ్ వాట్ మట్టి రోడ్డులో). బాలబాలికలకు నిర్వహించిన 10 కిలోమీటర్ల పోటీలలో మండలంలోని చిన్న పొర్ల గ్రామానికి చెందిన శంకర్‌రావు , సరిత దంపతుల కుమార్తె గాయత్రి 23 సంవత్సరాల లోపు మహిళా మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బీ. గోపాలం నుంచి సమాచారం అందినట్లు గాయ త్రి తండ్రి శంకర్ రావు తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన గాయత్రి మార్చి 7 నుంచి 9 వరకు హైదరాబాద్ లోని ఉస్మానియా యూని వర్సిటీలో జరుగు రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి నారాయణపేట నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో బీకాం చదువుచున్నదని, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, అందుకే క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి మహిళా మౌంటెన్ సైకిలింగ్ క్రీడలకు ఎంపికైన గాయత్రిని రాష్ట్ర సైకిలింగ్‌అధ్యక్ష కార్యదర్శులు పీ. మల్లారెడ్డి ,బీ. విజయ కాంతారావు , జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, హిందీ పండిత్ అబ్బురావు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

అత్యవసర సమయాల్లోనే.. బయటికి వెళ్లాలి

- వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలి
- డాక్టర్ సంతోషి



నవ తెలంగాణ - ఊట్కూర్

వేసవిలో అత్యవసర సమయంలోనే ప్రజలు బయటికి వెళ్లాలని ఊట్కూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి(డాక్టర్) సంతోషి అన్నారు. మంగళవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ ఎండా కాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎండ వేడిమిని తట్టుకోవడానికి ఇంట్లో వాతావరణం చల్లగా ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. ప్రజలు పం డ్లు , కొబ్బరి నీళ్లు తాగటం ఆరోగ్యానికి మంచి దన్నారు. రోజుకు ప్రతి ఒక్కరూ కనీసం ఐదు లీటర్ల నీరు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. డీహైడ్రే షన్‌కు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ఉపాధి కూలీలు ఉదయం, సాయ ంత్రం పనులు చేసుకోవాలని, ఎండలో పనులు చేయరాదన్నారు. పీహెచ్‌సీలో అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయన్నారు. ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్ల దగ్గర అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఉపాధి పని ప్రదేశం లో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించేవిధంగా కృషి చేయడం జరుగు తుందన్నారు. కుటుంబ సభ్యులు చిన్న పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలన్నారు. గర్భి ణులు, వృద్ధులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలు తేలికగా జీర్ణమ య్యే పదార్థాలు ఆహారాన్ని తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే పీ హెచ్‌సీని సంప్రదించాలని పేర్కొన్నారు. ఎండలో అత్యవసర సమయంలో బయటికి వెళ్లాలనుకుంటే వెంట గొడుగును తీసుకుని వెళ్లాలని పేర్కొన్నారు . వైద్యుల సూచనలు, సలహాలు విధిగా పాటించాలని సూచించారు.

జోరుగా మల్లెపల్లిలో ఉపాధి పనులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఉపాధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామంలో ఉపాధి పనులు కావాలని అడిగిన వారిని ఉపాధి పనులు కల్పించ డంలో కృషి చేయడం జరుగు తుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్ తెలిపారు. గ్రామంలో దాదాపు 30 నుంచి 40 మంది కూలీలు దాకా ఉపాధి పనులకు వస్తున్నారని రాబోయే రోజుల్లో మరింత మంది కూలీలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

దివ్యాంగుల సంక్షేమశాఖ.. కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

- వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్‌గౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్

గత 14 సంవత్సరాల నుంచి వివిధ హోదాల్లో పని చేస్తూ.. దివ్యాంగుల సంక్షేమ శాఖను విస్మరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయడంతో పాటు అవినీతికి పాల్పడిన దాదాపు రూ.40 కోట్లను ఆమె నుంచి రికవరీ చేయాలని వికలాంగుల రాజ్యాధికార సాధన సం ఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నాగేష్ గౌడ్ మంగ ళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో అనేక కులాలు, మతాలు జాతులలో వెనుకబడిన జాతి ఏదైనా ఉంది అంటే అది ఒక వికలాంగుల జాతి మాత్రమే కాళ్లు, కళ్ళు, చేతులు లేక అన్నమో రామ చంద్ర అంటున్న తమకు గత ప్రభుత్వం ఇచ్చిన అరకొర నిధులు కూడా దాదాపు రూ.40 కోట్ల పైగా అవినీతి జరగడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి వెనుక గత పాలకుల హస్తం కూడా ఉందని, ఆమెను అరెస్టు చేస్తే అందరూ బయ టకు వస్తారన్నారు. గతంలో దాదాపు 45 వేల మోటార్ సైకిల్ కొనుగోలు కొనుగోలు చేస్తే అవి ఎవరికీ ఇచ్చిన లబ్ధిదారుల వివరాలు కూడా వెబ్సైట్‌లో పెట్టకపోవడం చూస్తే అవినీతికి పాల్పడి నట్లేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చాక ఈ శాఖకు సంబంధించిన ఫైల్స్ అన్ని దా దాపు 90శాతం వరకు మాయం చేసిన ఘనత శైల జకే దక్కుతుందని అన్నారు. ఆమెను తక్షణమే అరె స్టు చేసి ఆమె స్థానంలో నూతనంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్ నియమించి ఇప్పటికైనా సంక్షేమ శాఖలో దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని మొగ్దుంపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల హెచ్ ఎం గా జీ నందిని, ఈ వో గా మనుష, ఎంఈఓగా శిరీష, కలెక్టర్‌గా సింధుజలు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఉపాధ్యాయులగా వ్యవహరించి తోటి విద్యా ర్థులకు తరగతి గదిలో చక్కగా పాఠాలు బోధించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ మాట్లాడుతూ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులకు ఉపాధ్యాయుల నిరంతర శ్రమ తెలియడంతో పాటు తాము కూడా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలనే లక్ష్యం పెట్టుకోవడానికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మహేష్, నర్మద , శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల

- ఒకే భవనంలో గ్రామ పంచాయతీ, పశువుల దవాఖాన
- ఇబ్బందుల్లో పశువైద్య సిబ్బంది
- పట్టించుకునే వారే కరువు..

నవ తెలంగాణ - ఊట్కూర్

పశువుల చికిత్సలయం (దవఖాన) శిథిలావస్థకు చేరుకుంది. ఏళ్ల తరబడి ఒకే భవనంలో ఒక పక్క గ్రామ పంచాయతీ మరో గదిలో పశువుల దవాఖాన కొన సాగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా చాలీచాలని స్థలంలో పశువుల దవాఖానను కొనసాగించే పరిస్థితి ఏర్పడింది. ఏళ్ల తరబడి పశువుల దవాఖానలో నెలకొన్న సమస్యలు మాత్రం సమస్యలుగానే మిగిలిపోతున్నాయని పశువుల దవాఖాన సిబ్బంది, గ్రామస్తులు పేర్కొంటున్నారు. మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో పశువుల దవాఖాన ఏర్పాటు చేశారు. ఈ భవనంలోనే ఒక పక్క గ్రామపంచాయతీ సంబంధించిన పంచాయతీ కార్యదర్శి గది. మరో పక్క చాలీచాలని స్థలంలో పశువుల దవాఖాన కొనసాగుతుంది. దీంతో పలు ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని ఆసుపత్రి సిబ్బంది పేర్కొంటున్నారు. పశువుల దవాఖాన పరిధిలో చిన్న పొర్ల , ఎర్గడ్ పల్లి, జీర్లేల్లి, పెద్ద పొర్ల, కొల్లూర్, సమస్తాపూర్, మల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాలు అనుసంధానంగా ఉన్నాయి. వీటి పరిధిలో 2018 సెన్సెస్ ప్రకారం గేదెలకు సంబంధించిన పశువులు 717 తెల్ల పశువులు 2235 , మేకలు 1785, గొర్రెలు 38247 పెంపుడు కుక్కలు దాదాపు 540 ఉన్నాయి.

ఒకే గదిలో పశువైద్యశాల..

పశువుల (వైద్య చికిత్సాలయం ఆసుపత్రి) దవఖానకు రెండు గదులున్నాయి. ఒక గదిలో పశువుల వైద్య చికిత్సలయం (దవఖాన) ఒక గదిలో గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి కోసం కేటా యించారు. పశువుల చికిత్సాలయం గది గోడ. పైకప్పు పెచ్చులు ఊడి పడిపోతున్నాయి. భవనం కూలిపోయే దశకు చేరుకుంది. పశువుల చికిత్సలయం సిబ్బంది ఆందోళనకు గురై పోతున్నారు వర్షాకాలం వస్తే చాలు పైకప్పు కారుతోంది. అప్పట్లో ఇబ్బందులు చెప్పలేనివి అని వర్షాకాలంలో భవనం వరండాలో కూర్చొని పరిస్థితి నెలకొంటుందని పశువుల చికిత్సలయం సిబ్బంది శివ తెలిపారు.





సరిపడ స్థలం లేకా.. ఇబ్బందులు

పశువుల చికిత్సలయంకు ఒక గది ఉండడంతో ఉన్న ఒక గదిలో ఆసుపత్రికి సంబంధించిన మం దులు లిక్విడ్‌లు పెట్టడానికి సరిపోయేటంత స్థలం లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ పెట్టే పరిస్థితి దాపురించింది. మరోపక్క విద్యుత్ సౌకర్యం ఉన్న సరిగా లేకపోవడంతో కరెంట్ ఒకటి బల్బ్‌కు సరఫరా అవుతుందని విద్యుత్ సమస్య నెలకొంది. దీంతో ఫ్యాన్ సౌకర్యం లేదని ఫ్రిడ్జ్ ఉన్న సరిగ్గా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. సరైన కుర్చీలు తదితర సమగ్రి లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. ఉన్న ఒక గదిలో డాక్టర్‌తో పాటు సిబ్బంది కూర్చోవాలన్నా స్థలం సరిపోవటం లేదని, పశువుల చికిత్సలయంకు రెండు గదులు లేక ఇబ్బంది కరంగా మారిందని పశువుల చికిత్సలయంకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శి గదిని దవాఖానకి ఇవ్వాలని అనేకసార్లు అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు తెలిపిన ఫలితం లేకుండా పోయిందని దవాఖాన సిబ్బంది పేర్కొంటున్నారు. పశువుల చికిత్సాలయంలో మరుగుదొడ్లు , మూత్రశాలలు లేకపోవడంతో నిత్యం ఇబ్బందులకు గురవుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పశువుల చికిత్సలయంకు రెండు గదులు ఉండే టట్లు చూడాలని గ్రామస్తులు, ఆస్పత్రి సిబ్బంది కోరుతున్నారు.

లిక్విడ్ కొరత..

పశువుల చికిత్సలయంలో కొంతమేరకు లిక్విడ్ కొరత ఏర్పడింది. లివర్ టానిక్ బి కాంప్లెక్స్ లిక్విడ్ కొరత ఏర్పడింది. పి పి ఆర్ షిప్ బాక్స్ టీకాలు అందుబాటులో ఉన్నాయి. అవసరం ఉన్న వారు తీసుకోవచ్చని పశువుల చికిత్సలయం సిబ్బంది పేర్కొంటున్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం..



ప్రభుత్వ పశు చికిత్సాలయంలో ముఖ్యంగా ఒకే గది ఉండడంతో ఇబ్బందికరంగా మారింది. ఉన్న ఒక గది వర్షం వస్తే కారుతుందని తమ దృష్టికి వచ్చింది. ఒకే గది ఉండడంతో ఇబ్బందికరంగా మారింది. విద్యుత్ సమస్య నెలకొంది. పశు చికిత్సలయం డాక్టర్ యమునా అన్నారు ఇక్క డికి వచ్చి దాదాపు మూడు నెలలవుతుంది. సమస్యలనుపై గతంలో ఉన్నవారు అధికారుల దృష్టికి తీసుకుని తీసుకుని వెళ్లడం జరిగిందని తమ దృష్టికి వచ్చింది. తాను కూడా సమస్యలనుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.

- యమునా, పశువైద్యురాలు

ప్రభుత్వ పథకాలను రైతులకు అందించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వం అమలుచేసే పథకాలను రైతులకు అందించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ శాఖపై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఎం కిసాన్ కొరకు పోర్టల్‌లో నమోదు చేసుకున్న రైతుల వివరాలను వెరిఫై చేయాలని ఆదేశించారు. ఈ కే వై సీ చేసుకోని రైతులను ఈ కే వై సీ చేసుకునేల ప్రోత్సహించాలని సూచించారు. ఆధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ గురించి మాట్లాడుతూ జిల్లాలో పంటల నమోదు 28 శాతంగా నమోదు జరిగింది. పంటల నమోదును ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతు బీమా డెత్ రికార్డు 4 రోజుల్లోగా చేయాలని, అదే విధంగా డాక్యుమెంట్స్ 5 రోజుల్లోగా పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. రైతు బీమా క్లెయిమ్‌లు త్వరగా చేయాలని, నామినీ అకౌంట్లో డబ్బులు జమ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు భరోసాలో డీబీటీ కేసులు త్వరగా కరెక్ట్ చేసి అకౌంట్ నంబర్లను రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. యూరియా లభ్యతను మొల్ మానిటర్ చేయాలని , ఈపీఓఎస్ ఆన్‌లైన్‌లో, ఫిజికల్ స్టాక్ ఒకే విధంగా ఉండాలని, ఎరువుల అమ్మకాలు ఈపీఓఎస్ మిషన్‌లో మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఏఓ జాన్ సుధాకర్, ఏడీఏ, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫారంను పరిశీలించిన వైద్య సిబ్బంది



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని మల్లేపల్లి , సమస్తాపూర్ , తిప్రస్‌పల్లి గ్రామాలలోని కోళ్లఫారాలను మంగళవారం వైద్య ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లెపల్లి గ్రామ సమీ పంలోని కోళ్ల ఫారంలో మూడు రోజుల క్రితం కోళ్ల పిల్లలు తీసుకుని వచ్చా రన్నారు. సమస్త పూర్ గ్రామంలో కోళ్ల ఫారంలో కోళ్లు లేవని, తిప్రస్ పల్లి గ్రామ సమీపంలో మూడు కోళ్ల ఫారంలు ఉన్న ఒక్క కోళ్ల ఫారంలో మాత్రం కోళ్లు ఉన్నాయని పేర్కొన్నారు . కోళ్ల ఫారంలో ఎన్ని కోళ్లు ఉన్నాయి.. తదితర అంశాలను నిర్వాహకులతో అడిగి తెలుసుకోవడంతో పాటు కోళ్ల ఫార ంను పరిశీలించినట్లు పేర్కొన్నారు. కోళ్ల ఫారంలో ఉన్న వారికి దగ్గు, జ్వరం, గొంతు నొప్పి , కండరాల నొప్పులు తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే ఊట్కూర్‌లోని పీ హెచ్‌సీని సంప్రదించాలని సూచి ంచారు. ఊట్కూర్ మండల కేంద్రంలోని నాటు కోళ్లఫారం కు మంగళవారం వైద్యశాఖ సూపర్‌వైజర్ నర్సింములు పరిశీ లించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సాయికుమార్



నవ తెలంగాణ - నారాయణపేట

అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇంటర్ మీడియట్ నోడల్ ఆఫీసర్ (డీఐఈఓ) సుదర్శన్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీ ఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపారమైందని, ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలలో విద్యార్థులను స్కాలర్షిప్ మీదనే మీకు చదువు చెప్తామని, అడ్మిషన్లు చేసుకొన్న తర్వాత వాళ్ల కాలేజీలో స్కాలర్ షిప్ వస్తే మీరే తీసు కోండి, ఇప్పుడు కాలేజ్ ఫీజ్‌లు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడీ తెస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటున్న పరిస్థితి ఉన్న దని, ఇలాంటి కళాశాలలపై జిల్లా విద్యాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ఇదివరకును విడుదల చేయలేని పరిస్థితి దాపురించిందని, పేద, మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ మీద ఆధారపడి ప్రైవేట్ కళాశాలలో అడ్మిషన్ పొందిన పరిస్థితి ఉన్నదని, తక్షణమే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని కాలేజీలు గత కొంతకాలంగా ఎగ్జామ్స్ సందర్భంగా ఫీజు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఇలాంటి నిబంధనలు పెట్టకుండా ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లు అందించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజులకు పాల్పడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా ఇంటర్ మీడియట్ నోడల్ ఆఫీసర్ (డీఐఈఓ)సుదర్శన్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా కోశాధికారి బి.మహేష్, జిల్లా నాయకులు సురేష్, అనిత, తార మహిపాల్, గణేష్‌లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఎస్పీ యోగేష్‌గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆటో డ్రైవర్లకు సూచించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్యాసింజర్ల వద్ద ఎక్కువ చార్జ్ తీసుకోవడం జరుగుతుందని నా దృష్టికి వచ్చినందున ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రంలో ఒకే రేటు పై డబ్బులు తీసుకోవాలని సూచిం చారు. ఇకనుండి త్వరలో ప్రతి ఒక్క ఆటోకు ఆటో కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆటోలలో స్కూల్ పిల్లల్ని లేదా ప్యాసింజర్లను, కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు. ఆటో డ్రైవర్‌లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలని, సరాఫ్ బజార్ తో పాటు పట్టణంలోని రద్దీ గల ప్రాంతాలలో ఎక్కడ రోడ్డుపై ఆటోలు ఆపి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదని సూచించారు. టౌన్‌లో రాష్ డ్రైవింగ్ చేయరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. డ్రైవర్లకు టౌన్‌లో డ్రైవింగ్ చేసే సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ సరాఫ్ బజార్ రోడ్ కి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎస్పీని కోరారు. ఎస్పీ అందుకు సరాఫ్ బజార్ వన్ వే చేయడం జరుగుతుందని ఎవరైన వెళ్లాలనుకుంటే ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి సరాఫ్ బజార్ రోడ్లోకి వెళ్లవచ్చునని, కానీ మెయిన్ చౌక్ నుంచి సరాఫ్ బజార్ కి వెళ్లడానికి వీల్లేదని సూచించారు. వన్ వే ఆ రూట్లో వెళ్లడానికి అవకాశం ఇచ్చినందున ఎస్పీకి ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఆర్టీవో మేఘ గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

- ఎండి, కాలిపోతున్న హరితహారం మొక్కలు
- లక్షల్లో ప్రజాధనం వృథా

నవ తెలంగాణ - ఊట్కూర్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు మొక్కలు నాటాలి, మొక్కలను కాపాడాలని నినాదాలతో హరితహారం పథకంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హరితహారంలో అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల చెందిన అధికారులను భాగ్యస్వామ్యం చేసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సంవ త్సరం నాటిన మొక్కలు పెరిగే వరకు చూసు కోవలసిన బాధ్యత అందరిపై ఉందని ఒకపక్క అధి కారులు ప్రజాప్రతినిధులు చెబుతున్నా.. మరో పక్క దీనికి భిన్నంగా నాటిన మొక్కలు రక్షణ లేకుండా పోయింది. మొక్కలు కాలిపోతున్న పట్టించుకునే నా థుడే కరువయ్యారని మండల ప్రజలు ఆరో పిస్తున్నారు. గతంలో ప్రతి శుక్రవారం వాటర్ డే గా ప్రకటించి నాటిన మొక్కలకు నీళ్లు పోసేవారు. ప్రస్తుతం ఈ నిబంధనలు నామమాత్రంగా చేస్తున్న ట్లు ఆరోపణాలు లేకపోలేదు. కొన్ని గ్రామ పంచా యతీలలో ట్రాక్టర్ ద్వారా మొక్కలకు నీళ్లు వేసి వా టర్ ట్యాంకర్ మరమ్మతుల వచ్చినట్లు సమాచారం వాటర్ ట్యాంకర్ కు మరమ్మతులకు నోచుకో వడంలేదు. దీంతో మొక్కలకు నీళ్లు పోసి పరిస్థితి లేకుండా పోయిందని విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. దీంతో హరితహారంలో కోట్లాది రూపా యలు ఖర్చు చేసి నాటిన మొక్కలు పెరగకుండా ప్రజా ధనం వృధాగా మారుతోంది. కాలిపోయిన, ఎండిపోయిన మొక్కల వైపు సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు లేకపోలేదు.ప్రతి సంవత్సరం ప్రతి గ్రామంలో నర్సరీ లను ఏర్పాటు చేసి మొక్కలను సిద్ధం చేసి వర్షాకాలం ప్రారంభంలో మొక్కలు నాటే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టేవారు. ఇందుకోసం ప్రతిసారి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తుంటే ఆ శాఖలకు చెందిన మండల అధికారులు పోటీపడి గతంలో మొక్కలు నాటి ఫోటో లకు ఫోజులు ఇచ్చినా నాటిన మొక్కలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టకపోవడంతో రోడ్డుకు ఇరు వైపున ఉన్న మొక్కలు వాడిపోతుండడం, కాలి పోతు న్నడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగా రుతోంది. వివి ధ గ్రామాల రోడ్లకుకు ఇరువైపుల ఎండిపోయిన, కాలి పోయిన మొక్కలు దర్శన మిస్తుండడం గమ నార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొక్క ల సంరక్షణపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.



పారదర్శకంగా ఉపాధి పనులు చేపట్టాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నిర్దేశించిన లక్ష్యాల మేరకు.. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పారదర్శకంగా చేపట్టి పూర్తిచేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఉపాధి హామీ పథకం కింద చేప ట్టిన పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద మంజూరైన పనులకు సంబంధించి ఎస్టిమేషన్ విధానం, పనుల అమలు, చెల్లింపు వివరాలను సమీక్షించి అన్ని వివరాలు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటివరకు హరితహారం కింద నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల వివరాలు, వాటి నిర్వహణకు జరిగిన ఖర్చులను సమీక్షించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద అవసరమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ నిధుల్లో 60శాతం వ్యవసాయ అనుబంధ పనులకు కేటాయించాలన్నారు. మెజర్‌మెంట్ బుక్, మస్టర్ రోల్‌ను పరిశీలించి, అన్ని రిజిస్టర్లు స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ కింద చేపట్టిన అన్ని పనులను ఆన్లైన్‌లో నమోదు చేయడంతో పాటు, పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకు ముందు ఎంపీడీఓ కార్యాలయంలో వర్షపు నీటిని ఒడిసి పట్టి భూ గర్భ జలాల పెంపుదల కోసం రూ. 30 వేలతో నిర్మిస్తున్న ఇంకుడు గుంత పనులను పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీఓ అజార్ మొహిముద్దీన్, ఏపీఓ శివ జ్యోతి, టీఏ లు కృష్ణయ్య, లావణ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం..భోజనం అందించాలి

• ఎంపీడీవో పీ.మంజుల



నవతెలంగాణ - ధరూర్

మెనూ ప్రకారం..విద్యార్థులకు భోజనం అందించాలని ఎంపీడీవో పీ.మంజుల అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని దరువు మండల కేంద్రంలో మంగళవారం బాయ్స్ బీసీ హాస్టల్ ను ఎంపీడీవో పీ. మంజుల సందర్శించి అక్కడ ఉన్న సరు కులను, కిచెన్ రూమ్, వివిధ రకాల రిజిస్టర్లను పరిశీ లించారు. వంటకు ఉపయోగించే రోజు వారి కూరగాయలను పరిశీలించి వా టిని శుభ్రంగా కడిగి వండాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రబాబు బీసీ హాస్టల్ వార్డెన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనకు..
యూపీఎస్‌పై యుద్ధభేరి పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గద్వాల జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మార్చి 2 న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర నిర్వహించే భారీ బహిరంగ సభ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి లు మాట్లాడుతూ గత పదేళ్ల పోరాటం ఫలితంగా గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నామన్నారు. మొన్న ఎన్నికల మేనిఫెస్టోలో ఓపీఎస్ హామీని చేర్పించుకోగలిగామని, సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల చిరకాల వాంఛ అయిన ఓపీఎస్ సాధనకు అడుగు దూరంలో ఉన్న ప్రస్తుత తరుణంలో పాత పెన్షన్ ఆశలపై నీళ్ళు చల్లుతూ.. రావణ కాష్టంలా దూసుకువస్తున్న యూపీఎస్ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ మన రాష్ట్రంలోకి రానివ్వకుండా అడ్డుకోవాల్సిందేనని మార్చి 2 న హైదరాబాద్ ధర్నాచౌక్, ఇందిరాపార్క్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఐక్యతను, ఆవేదనను , ఆక్రందనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాదిరి మన రాష్ట్రంలో తక్షణమే ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఓపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో రిటర్మెంట్ అయ్యి సీపీఎస్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుందని, అంతేగాక యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కంటే పాత పెన్షన్ విధానం ద్వారా ఉద్యోగికి సామాజిక, ఆర్థిక భద్రత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈయూ, రాష్ట్ర సహాధ్యక్షుడు విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్, టీఎన్జీవో సెంట్రల్ రాష్ట్ర కార్యదర్శి భీమన్న, జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ, జిల్లా సహాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు మురళి, జగన్, భద్రునిషా బేగం,అర్పిత , బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు మదన్ మోహన్, శ్రీనివాసులు, భరత్, నరసి ంహ, వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - గట్టు

మండలం చాగదోన గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా టీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బాసు హనుమంత నాయుడు మంగళవారం ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని, కొద్ది సేపు పార్టీ నాయకులతో కలిసి , కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకో వాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటా లన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని అన్నారు. యువ తలో స్నేహభావాన్ని పెంపొందిస్తూ ఐక్యతను ఏర్పాటు చేయడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనేష్, మహేష్ గౌడ్, శ్రీరాములు, రామన్ గౌడ్, తిమ్మప్ప గౌడ్, బాబు, తిరుమలేష్, ముని బాబు, మద్దిలేటి జగదీష్, సుధీర్ గౌడ్, పాగాకు ఈరన్న, అంజనేయులు, శేఖర్, కృష్ణ, రవి, కిషోర్, కామేష్ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో విద్యార్థులకు రెండోస్థానం



నవతెలంగాణ - గట్టు

జిల్లా స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ ప్రతిభ ఉత్సవాలలో భాగంగా మంగళవారంలో నిర్వహించిన బాల భవన్, గద్వాల లో జరిగిన జిల్లా స్థాయి పోటీలో ఆలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థి రామచంద్ర, 4వ తరగతికి సంబంధించిన అంశాలలో 2వ స్థానం సాధించాడు. అదేవిధంగా గట్టు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు దయాకర్ రెడ్డి,ధర్మతేజ గణిత క్విజ్ లో2వ స్థానం సాధించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారుల చేతుల మీదుగా బహు మతులను ప్రధానం చేశారు. గట్టు మండల విద్యాధి కారి నల్లా రెడ్డి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యా యులను ప్రత్యేకంగా అభినందించారు.

యువతకు ఉపాధి కల్పించేందుకు..

• కలెక్టర్ బీ.ఎం సంతోష్

నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవస రం ఉందన్నారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి,ఆ రంగాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్లు అందిస్తున్న కోర్సుల వివరాలను సేకరించి,ఒక వారంలో నివేదిక సమర్పించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఆదేశించారు. యువత ఏయే నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలని డీఆర్డీఓకు ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేయాలాని, సంబంధిత అన్ని శాఖలు తమ పరిధిలో ఆసక్తి ఉన్న అభ్యర్థులను గుర్తించి, వారికి తగిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. యు వతకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా అందించేందుకు నైపుణ్య శిక్షణ కీలకమని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, జీ.ఎం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, ఎల్డీఎం అయ్యప్ప రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, లేబర్ సహాయ సంచాలకులు మహేష్, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ కలీం, మెప్మా అధికారులు, ఎస్.జీ.ఓలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల కేసులను..
అన్నీ కోణాల్లో దర్యాప్తు చేపట్టాలి

• ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాలలో విచారించాలని, అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ టీ. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత ఎస్ఐ పారదర్శకంగా విచారణ చేపట్టిచట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రెస్పాస్ (అనుమతీ లేకుండా ఇతరులు భూమి లేదా ప్లాట్స్ లలో/ ఇండ్లలోకి వెళ్లి కబ్జా చేయడం) కేసులలో శాంతి భద్రతల సమస్య తలెత్త కుండా చూడాలని అన్నారు. జిల్లా లో నమోదు అవుతున్న రోడ్డు ప్రమాదాల కేసులలో అన్ని కోణలలో విచారణ చేపట్టి అది నిజంగానే ప్రమాదమా లేక మరెదైన కుట్ర ఉన్నదా వంటి అంశాల పై లోతుగా విచారణ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడం, హాట్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చోట బారికేడ్స్, లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్ వంటివి ఆర్అండ్‌బీ వారితో ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదైన ప్రతి ప్రాపర్టీ కేసును పెండింగ్ లేకుండా సరైన సాక్ష్యాదారాలు సేకరించి ఛేదించాలని అన్నారు. సస్పెక్ట్స్, రౌడీ షీటర్ ల ఇండ్లను తరచు సందర్శించి నిఘా ఉంచాలని, శాంతి భద్రతలకు భంగం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహ రించాలని అన్నారు. జిల్లా లో పేకాట శిబిరాలు ఎక్కడ జరిగిన నిఘా ఉంచి పట్టుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల పై కూడా జిల్లా లో నిఘా ఉంచాలని , మహిళల పై ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని , షీ టీమ్, బ్లూ కోల్ట్స్ ద్వారా విద్య సంస్థలు పరసర ప్రాంతాల్లో మఫ్టీలో ఉండి నిఘా ఉంచాలని అన్నారు.సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన అమౌంట్ కోర్టు అనుమతి తో బాధితులకు అందజేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయధి కారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. నమోదు అయిన కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరగా విచారణ చేపట్టి 60 రోజుల్లో కోర్టులలో చార్జీ షీట్ చెయ్యాలని సూచించారు. రేపు శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలంపూర్ తో పాటు అవసరమైన దేవాలయాల దగ్గర బీ/బీను పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని, రాబోయే లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్నా కేసులను సమీక్షించాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. సమీక్ష అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో ఒకరు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన వాహనం ను గుర్తించి ఛేధించడం లో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రామకృష్ణను ఎస్పీ క్యాష్ రివార్డ్‌తో అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పి వై.మోగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, గద్వాల్ ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టీ.శ్రీను, రవి బాబు, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, డీసీ ఆర్బీ ఎస్ఐ రజిత తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన..
దుండగులను అరెస్ట్ చేసి శిక్షించాలి

• భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ



నవతెలంగాణ - మరికల్

కట్ట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన.. దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పెద్ద చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ విగ్రహాన్ని గతరెండు రోజుల కిందట గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష నాయకులు, బజరంగ్ దళ్ ,విశ్వహిందూ పరిషత్ సంఘాల ఆధ్వర్యంలో మరికల్ పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీ వల కాలంలో చాలా చోట్ల హిందూ దేవాలయాలపై దాడులు జరుగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్ట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యవర్గసభ్యులు, యువక మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా ఫర్హాన్ బేగం. జిల్లా విద్యాధికారిగా మహమ్మద్ అయాన్, మండల విద్యాధికారిగా మహమూద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అటెండర్‌నుపరామర్శించిన ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న



నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని వెన్నచర్ల గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో అటెండర్‌గా పనిచేస్తున్న మారేడు గాలేమ్మ భర్త మారేడు చెన్నయ్య గత పది రోజుల క్రితం మృతి చెం దాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మృతుడి స్వగృహానికి చేరుకొని కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వీ. సత్యం, పగడాల చిన్నయ్య, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, మాజీ వార్డ్ మెంబెర్ బైరాముడు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం తహసీల్దార్ జీ.కే మోహన్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని గల భూ సమస్యలను, ధరణి సమస్యలను డీఎస్ పెండింగ్‌లో ఉన్న వాటిని ధరణి పుస్తకాల పంపిణీ లో జాప్యం లేకుండా సమగ్ర భూ సర్వే నిర్వహించి చిన్నచిన్న సమస్యలను కూడా సానుకూలంగా పరిష్కరించాలని అధికారులను తీన్మార్ మల్లన్న జిల్లా టీం అధ్యక్షులు పరశురాం కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు గోరెట్ల సతీష్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు పరశురాం, శివ, హుస్సేన్ , వసీం సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పగడాల శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన తెలుగు కేతపల్లి సాయిలు సోమవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందాడు. మంగళవారం ఈ విషయం తెలిసిన తాలూకా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాసులు మృతుని పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతితులు, మండల కాంగ్రెస్ నాయకులు, యువ నాయకుడు ఉన్నారు.

పెబ్బేరుకు 30 పడకల ఆస్పత్రి మంజూరు

• హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి మంజూరైనట్లు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు జీవో విడుదల చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడించినట్లు తెలిపారు. జాతీయ రోడ్డుపై పెబ్బేరు ఉన్నందుకు ఎన్‌హెచ్ 7 రోడ్డుపై తరచుగా రోడ్డు ప్రమాదాలు అవుతుండడం వల్ల పెబ్బేరు లో 30 పడకల హాస్పిటల్ అవసరమని తుడి మేఘారెడ్డి మంజూరు చేయి ంచారని పేర్కొన్నారు. 14 నెలల నుంచి పెబ్బేరు మండలానికి నిధులలో పెద్దపీట వేయడం జరుగుతుంది పెబ్బేరు మండలం పై ప్రత్యేక దృష్టి సాధించి పెబ్బేరు మండలానికి 30 పడకల ఆస్పత్రి మంజూరు చేయించినందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవికి ప్రత్యేక చొరవ తీసుకొని ఆస్పత్రి ఏర్పాటుకు కృషిచేసిన తుడి మేఘారెడ్డికి మండల పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చేనెల 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ , విజయ వర్ధన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్ దయాకర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి , రాములు యాదవ్ , యుగేందర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నీటి సంపులో పడి వ్యక్తి మృతి

- కేసు నమోదు



నవతెలంగాణ - తెలకపల్లి

ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బీ. నరేష్ అందించిన వివరాల ప్రకారం.. మండ లంలోని పెద్దూరు గ్రామానికి చెందిన ఇరుగజీవి కర్ణాకర్ (35 సంవత్సరాలు) సోమవారం(24/02/ 2025 నాడు) తన సొంత పని మీద నాగర్కర్నూల్ కు వెళ్లి తిరిగి తమ గ్రామ శివారులో గల తన పొలంలో వేసిన మక్కాచేనుకు నీళ్లు పెట్టడానికి వెళ్లగా అక్కడ సంపు మీద ఉన్న మోటారు పైపు ఊడిపోయి నీటిలో పడగా అట్టి మోటార్ పైపును బయటకు తీయు క్రమంలో ఇరుగ జీవి కరుణాకర్ ప్రమాదవశాత్తు సంపు నీటిలో పడి ఈత రాక మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య ఇరుగజీవి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.